జమీన్ రైతు

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 69 సంచిక: 48
2-12-1988
నెల్లూరు
శుక్రవారం
12 పేజీలు రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ఉరిశిక్ష పడలేదని జనంలో అసంతృప్తి!

జిల్లావంతటినీ ఆశ్చర్యపరిచిన పఠాన్ బషీర్‌ఖాన్ హత్యానేరంలో ముద్దాయిలు ముగ్గురికి జీవితఖైదు విధించారు. నాల్గవ ముద్దాయి నిర్మలను నిర్దోషిగా వదిలివేశారు. సంచలనం సృష్టించిన ఫాతిమా కేసుగా ప్రసిద్ధమైన ఈ కేసుపై జిల్లాజడ్జి శ్రీ ఎస్. జయరామరెడ్డి 29 తేది మధ్యాహ్నం తనతీర్పు ప్రకటించారు.

బషీర్‌ను 1988 మే 20 తేది అర్ధరాత్రి నెల్లూరు అనిబహాలు సమీపంలోని తనస్వంత ఇంట్లో భార్య ఫాతిమా, ఆమె ప్రియుడు వెంకటేశ్వర ప్రసాద్, అతని స్నేహితుడు వగ్గు వరప్రసాద్‌లు కలిసి పరమ కిరాతకంగా చంపారన్నది ప్రాసిక్యూషన్ నేరారోపణ. శవంతోసహా ముద్దాయిలు ముగ్గురూ అనెల 22 తేదినే పోలీసులకు పట్టుబడినప్పటికీ, కేసు విచారణ ఈ ఏడాది సెప్టెంబరు 26 తేదికాని ప్రారంభంకాలేదు. ఆతర్వాత ఈరెండు నెలలలో సెషన్స్‌జడ్జి శ్రీ జయరామరెడ్డి గారు దాదాపు 30మందిసాక్షులనువిచారించి ఉభయపక్షాల న్యాయవాదుల వాదనలువిని తీర్పుచెప్పారు.

బషీర్ హత్యానేరంలో ముగ్గురికి జీవిత ఖైదు

''మానవతారహితంగా, పాశవికంగా జరిగిన ఈ హత్యకేసులో నేరస్తులకు ఉరిశిక్ష విధించవలసివుంది; అయితే ముద్దాయిలు చిన్న వయస్కులు కావడంవల్ల ముగ్గురికి జీవిత ఖైదు మాత్రం విధిస్తున్నాను. ఫాతిమాబేగం, ఆమె ప్రియుడు వెంకటేశ్వర ప్రసాద్‌లు ఇద్దరే ఈ హత్యకు పూర్తిగాబాధ్యులు; వగ్గు వర ప్రసాద్ వీరితో కలిసి హత్యకు కుట్ర పన్నాడన దానికి ఆధారాలులేవు; కాని, హత్యలో అతడు భాగస్వామ్యం వహించాడనడానికి సాక్ష్యాలున్నాయి. అందువల్ల జీవిత ఖైదుతోపాటు, వెంకటేశ్వర ప్రసాద్, వరప్రసాద్ లిద్దరికీ బషీర్ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించిన నేరానికి మరొక ఏడేళ్ళ కఠిన కారాగార శిక్ష విధిస్తున్నాను. రెండు శిక్షలూ ఏకకాలంలో అనుభవించాలి'' అని పేర్కొన్నారు న్యాయమూర్తి తమ తీర్పులో.

పంది పేజీల సుదీర్ఘమైన ఈ తీర్పు ప్రతిలో న్యాయమూర్తి పలు సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరించారు. ఫాతిమాబేగం కూతురు మలికాబేగం సాక్ష్యాన్ని ఆయన ప్రధానంగా స్వీకరించారు. తన తల్లి పశుప్రవృత్తివల్ల ఆ యువతి ఎంతో మానసిక వత్తిడిని, వేదనను అనుభవించి వుంటుందని కోర్టుకు అంతా విప్పిచెప్పడం ద్వారా ఆమె ఎంతో ఉపశమనం పొంది వుంటుందని వ్యాఖ్యానించారాయన.

ఫాతిమా, వెంకటేశ్వర ప్రసాద్‌ల అక్రమసంబంధం గురించికూడా జయరామరెడ్డిగారు పెక్కువ్యాఖ్యలు చేశారు.



బషీర్ హత్యానేరంలో జీవితఖైదు శిక్షపడినతర్వాత ముద్దాయిలు ముగ్గురూ- పతి శవంముందు పలావ్‌విందు సేవించిన పతివ్రతా శిరోమణి - బషీర్‌భార్య ఫాతిమా; ఆమె ప్రియుడు, బషీర్ హంతకుడు వెంకటేశ్వర ప్రసాద్; అతడి మిత్రుడు హత్యలో అతని భాగస్తుడు వరప్రసాద్ -తన మొహం చూచినవారికి పాపం చుట్టుకొంటుందనికాబోలు చేయి అడ్డం పెట్టుకున్నాడు!

—తరువాయి 7 వ పేజీలో

రైతు శ్రేయస్సుకోసం రైతు ఉత్పత్తులతో రైతులే స్థాపిస్తున్న పరిశ్రమ

శ్రీ శక్తి అగ్రో ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్

తవుడు, వేరుశనగ చెక్క, పొద్దుతిరుగుడు పువ్వు చెక్కల నుండి నూనెతీసే వ్యవసాయ పరిశ్రమ

'88 నవంబరు 24 తేది శుభముహూర్తంలో శంకుస్థాపన జరిగింది.

"మా పరిశ్రమ అభివృద్ధికి మీ దీవెనలందించండి"!

— బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ —

డా॥ పల్లూరు రామిరెడ్డి ఎం.బి.బి.ఎస్. డి.సి.హెచ్
డియాలజిస్ట్ హెల్త్ (రిటైర్డ్), ప్రెసిడెంట్ పి.ఏ.సి.ఎస్., వీరంపల్లి.
ఛైర్మన్

కొండూరు సుబ్బరామిరెడ్డి
సర్పంచ్, సర్వేపల్లి.

కాకుటూరు రాధాకృష్ణారెడ్డి
మినగల్లు. డైరెక్టర్లు

పల్లూరు రవీంద్రకుమార్ రెడ్డి
ఎం.ఎస్‌సి (అగ్రి) ఎం.బి.ఎ
S/O డా॥ పల్లూరు రామిరెడ్డి, వీరంపల్లి, మేనేజింగ్ డైరెక్టర్.

కాకుటూరు శివకుమార్ రెడ్డి (బి.టెక్ (ఐసిడబ్ల్యుఎ)
S/O కె. రాధాకృష్ణారెడ్డి, మినగల్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు.

ఇట్టా నవకోటి బి.కాం.
(M s. Something Special Nominee) Nellore.

బొబ్బేపాటి సాయిప్రసాదరెడ్డి బి.ఎ. ఎల్.ఎల్.బి.
(M/s. Something Special Nominee) Nellore.
డైరెక్టర్లు

SREE SHAKTHI AGRO OILS PRIVATE LIMITED

PINAKINI SUPER MARKET, TRUNK ROAD - NELLORE-524 001

ఫ్యాక్టరీ : దేవరపాళెం. బొబ్బేపాళెం, నరసింహులకొండ సమీపం, నెల్లూరుజిల్లా.

అధికారదర్ప ప్రదర్శన తప్ప ఎన్టీఆర్ వచ్చి ఏమిచేశాడు?

ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు 26 తేది నెల్లూరుజిల్లానవచ్చి ఏమి చేసి పోయారు. అవి ప్రశ్నించుకుంటే. జవాబు దొరకటంలేదు. ఏమీ చేయుపోవడమే కాదు. ఏదీ చూడకుండా చూడకుండా వున్నదని వెళ్ళిపోయారాయన!

సోమశిల జలాశయం, సంగం ఆనకట్టి దగ్గర కావలివాళ్ళు ప్రారంభోత్సవాలే ఆయన కార్యక్రమాలు.

జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రి అయితే గట్టి సెల్యూట్ చేస్తా!

ఈమాటలన్నది ఎవరోతెలుసా. మహోన్నతవహించిన మననెల్లూరు జిల్లా పోలీసు సూపరెన్డెంటు దొర వారు. పి. పూర్ణచంద్రరావుగారు! 26 తేది ఉదయం సోమశిల హెలిపాడ్ దగ్గర ఆయన పత్రికం వారితో సరదాగా మాట్లాడుతూ ఆటాటన మనసులోని భయాన్ని బయటపెట్టి న్నారు! ముందు సరదాగా నే ఎన్టీఆర్‌ను ముఖ్యమంత్రినిచేసి మాట్లాడారు. ఆ ప్రవాహంలో అనుకోకుండా జనార్ధనరెడ్డి ప్రస్తావన వచ్చింది. వెంటనే అయనైతే వద్దులేండి, గట్టిసెల్యూట్ చేస్తానంటూ, ఆరెస్టులో నిలబడి రాసెట్లా సెల్యూట్ చేసేది, చేసి మరీ చూపించారాయన! ప్రక్కనే వున్న ఆనం రామనారాయణరెడ్డిగారి ఆమ్మర్లు ఈ ప్రస్తావనతోటి ఎంతవరకు పోయారు!

కార్యక్రమం ప్రకారం ఉదయం 8.20కి సోమశిల చేరుకోవాలి. అయితే 11 గంటలకి కాని హెలికాప్టర్ దిగలేదు. అప్పటి వరకు వందలసంఖ్యలో అధికారులు, అనధికారులు, పోలీసులు గంటల తరబడి ఎండలో నిలబడి పడిగాపులు కాయవలసి వచ్చింది. హెలికాప్టర్ దిగగానే ప్రభుత్వ కార్యదర్శి శ్రీ టి. ఆర్. ప్రసాద్ అలస్యమై పోయింది కాబట్టి ముఖ్యమంత్రిని త్వరగా పంపించివేయమని కలెక్టర్‌ను ఆదేశించారు. దానితో అంతా హడావిడైపోయింది. కాంతవ్రవాహపు పరిచయాలనుకూడా విస్మరించి ముఖ్యమంత్రి వేదిక దగ్గరకు స్థూపం దగ్గరకు వెళ్ళిపోయారు. అక్కడ ఒక్కటంటే ఒక్క నిముషంలో తెర తొలగించి వెనుదిరిగారు. కనీసం తాను ప్రారంభోత్సవం చేసిన సోమశిల జలాశయం ఒకసారి తొంగిచూడ్డా నికూడా అనుకోలేదు. అది ఎప్పుడు

డ్యాంలోని నీళ్లనుకూడా తొంగిచూచేతీరిక లేదు! కొరవపడిన ప్రాజెక్టు పనుల ప్రస్తావనలేదు! నిధులమాటే చెప్పలేదు! లెక్కలపంచాంగంచదివి గాలిలో ఎగిరాడు!

కట్టారు, ఎట్లా కట్టారు, ఎప్పుడు పూర్తవుతుందన్న వివరాలు సైతం అడగలేదు.

స్థూపం నుండి నేరుగా బహిరంగసభ. వచ్చారు. నిమిషాలపాటు ప్రసంగించారు. 1983 నాటికి నేటికి జిల్లాలో ఎన్ని ఎలిమెంటరీస్కూళ్ళు, ఎన్ని హాస్టళ్ళు, ఎన్ని మరుగుదొడ్లు, ఎన్ని రాకపోకలు కట్టింది ఒక లిస్టు చదివారు ముఖ్యమంత్రి! కలెక్టర్ శ్రీమతి ప్రియదర్శిని అందజేసిన కాగితంలోని లెక్కలవి. ఈ లెక్కల పంచాంగ ప్రవచనం తర్వాత రాజీవ్‌గాంధీపై చెల్లపురాణం విప్పారు. బోఫోర్సులో కమీషన్లు తీసుకున్నట్లు రుజువైందికాబట్టి రాజీవ్‌గాంధీ పదవినుండి దిగిపోవాలన్నట్లు మాట్లాడారు. తమిళనాడు హైకోర్టు ఏదు అవినీతి ఆరోపణలను ధృవీకరించిందికదా. మీ కన్నినాళ్ల గద్దెదిగి ఎక్కాలి అనిఅనగ దామని ప్రయత్నిస్తే - విలేఖరులతో మాట్లాడే వ్యవధిలేదని టి ఐ టి దొరగారు నిక్కచ్చిగా తిరస్కరించారు.

ఎన్టీ రామారావు సోమశిలలో వున్న వ్యవధి అంతాకలిపి గంటకూడా లేదు! ఈ సందర్భానికి అక్కరైన ఖర్చుచూస్తే గుండె పగులుతుంది. దాదాపు 30 అడుగుల ఎత్తునిర్మించి, సిమెంటులో గ్రానైట్ పలకలతో అలంకరించినస్థూపం (పైలాన్) ఒక్కదానికే నాలుగున్నర లక్షలు చేస్తుందట. హెలిపాడ్‌కోసం రాత్రికిరాత్రి బురదతో ఇట్లు పెద్ది రెండెకరాల స్థలం చదునుచేసి పెట్టారు. ముఖ్యమంత్రిపైన దారిపొడుగునా అమ్మాయిలను నిలబెట్టి పూలవర్షం కురిపించారు. ప్రాజెక్టు ఖర్చుతోనే ఎన్టీఆర్ హెలీపాడ్ వేసిన కట్టలు అమర్చారు. ఎన్టీఆర్‌కు స్వాగతంచెప్తూ రివాల్వింగ్ స్థూపం ఒకటి నిర్మించారు. ఎన్టీఆర్ కారు తిరిగే ప్రతి రోడ్డుపైనా సిమెంట్ బండలు పరిచారు. బ్రహ్మాండమైన వేదిక కట్టారు. లక్షన్నర విలువచేసే బంగారు మెమెంటో ఇచ్చారు. వీటితో పాటు సోమశిలకు వచ్చిన కార్లు, వాటి పెట్రోలు, అధికార్ల టిఏలు డిఏలు అన్నీ లెక్కగడితే ఖర్చు పాతికలక్షలు దాటి వుంటుందని ఒక పెద్ద కాంట్రాక్టరు లెక్కగట్టాడు.

మెమెంటో ఖరీదు లక్షన్నర అట!

సోమశిలలో చీఫ్ ఇంజనీర్ శ్రీ నారాయణరాజు, ముఖ్యమంత్రికి బహూకరించిన మెమెంటో ఖరీదు లక్షా యాభై వేలట. కృష్ణుడు అర్జునుడికి గీతోపదేశం చేసే చిత్రమున్న మూడడుగుల పొడవు మెమెంటోను పూర్తిగా బంగారుతో తాపడంచేశారు. ఇద్దరు బడా కాంట్రాక్టర్లచేత దబ్బిప్పించి మద్రాసులో రహస్యంగా తయారు చేయించారట దీన్ని! ఎన్టీఆర్ వేదిక ఎక్కినంతవరకు అది విలేఖరుల కళ్ళబడకుండాదాచిపెట్టారు.

తననుండి ఏమి ఆశించకపోతే ఒక సాధారణ అధికారి ఇంత పెద్ద 'గుర్తిక' అంత బహిరంగంగా తన కిస్తున్న విషయం గమనించవల్లే దాన్ని అంకెపెట్టుకుని వేదిక దిగాడు మన ముఖ్యమంత్రి! అయితే అది జనందృష్టిని మాత్రం దాటిపోలేదు కెంది!

ఇంత ఆడంబరంగా, ఇంత అధికార దర్ప ప్రదర్శనగా సోమశిల ప్రాజెక్టు ఇంజనీర్లు ఎన్టీఆర్ ను స్వాగతిస్తే వారి గురించి ఆయన ఒక్కటంటే ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

వారిసంగతిసరే. అసలు ప్రాజెక్టుగతే పట్టించుకోలేదాయన తాను చేసేది పూర్తి కాని ప్రాజెక్టుకని తెల్పాయనకు. అయినా కొరవపడినపనులు ఎప్పుడు పూర్తిచేసేది చెప్పలేదు. భూసేకరణకు నిధులివ్వనిదే సోమశిల ప్రాజెక్టు వండగని ప్రతిపక్షాలు

—కొరవ 8వ పేజీలో



సోమశిల ప్రాజెక్టు ప్రారంభోత్సవ వేదికమీద డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారిని సత్కరిస్తున్న ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు. చిత్రంలో ఎడమవైపు శాసన సభ్యుడు ఆనం రామనారాయణరెడ్డి, కుడివైపు భారీ ఇర్రిగేషన్ శాఖామాత్యులు కె. ఇ. కృష్ణమూర్తి.

పినాకినీ తీరం

మింగుడు పడడంలేదు!

"నా విద్యార్థిదశలో బందరు
జాతీయ కళాశాలలో
ఒకసంవత్సరం నేను బొక్కా వేయలేదు
దిగువతియగుటుండవ
చెక్కెరను వాడలేదు
అదినాల పరిశ్రమజనుల వర్ధంతిగా
పోడుబందరులో
నేను బొక్కా వేయలేదు
చక్కెర వాడలేదు"

1987 అక్టోబరులో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు సతీసమేతంగా సబర్మతి ఆశ్రమం, ఉప్పు సత్యాగ్రహ స్థలమైన దండి, మహాత్ముని జన్మస్థలమైన పోర్‌బందర్ మున్నగు పునీత స్థలాలను దర్శించి ఆ అనుభూతులను గూర్చి వ్రాసిన "నా నవజీవన యాత్ర" గేయరచనలోనిది పై ఖండిక. గోపాలరెడ్డిగారు స్వాతంత్ర్య పోరాటంలో 1930 మొదలు 1943 వరకు ఆరుసార్లు జైలుకు పోయారు; మొత్తం 48 మాసాలుజైలు శిక్ష అనుభవించారు. 1937 మంత్రిత్వంమొదలు ఉత్తరప్రదేశ్‌లో గవర్నరుగా పదవీ విరమణ చేసేవరకు 248 మాసాలపాటు వున్నత అధికారపదవులను నెరపారు. వీటన్నిటికంటే చెప్పుకోదగింది. 1921 లోనే ప్రభుత్వ పాఠశాలలు బహిష్కరించారు. అటువంటి దేశభక్తుడు, త్యాగశీలి, అనుభవశాలి అయిన మహావ్యక్తినిగూర్చి వీఆర్హతా లేని నేను వ్యాఖ్యానించబూనడమంటే సాహసమేకాదు, పిల్లిపోయి గ్రద్దను వెక్కిరించినట్లుగా వుండదా?

ఆ జంకు చేతినివెనక్కులాగుతూనేవుంది. అయినా ఆయన రామారావుగారి సోమశిల సభకుపోవడంనాకు మింగుడుపడడంలేదు; నా మనసు సమాధానపడడంలేదు. మింగలేక కక్కలేక, సమాధానపడలేక చెప్పుకోలేక నా మనసును తేలికపరచుకోడానికి నొచ్చుకుంటూ ఈ నాలుగుమాటలు వ్రాయవలసివస్తున్నది. క్షమార్హుడ!

26 తేది ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమశిల ప్రారంభోత్సవసభలో గోపాలరెడ్డిగారు పాల్గొనడం, వంగి రామారావుగారిచేత ఒక శాలువ కప్పించుకొని సంతోషాంతరంగుడు కావడం చూచి దిగ్భ్రాంతికలిగింది. అంతేకాదు. అక్కడ ఆయనకు లభించిన ప్రాముఖ్యత, చూపబడిన గౌరవమర్యాదలు, తననుగూర్చి ముఖ్యమంత్రి ఒక్కమాట చెప్పకపోగా కాటికాపలలను పనిపూర్తిచేసిన వ్యక్తిగా రామారావును గోపాలరెడ్డిగారు ప్రశంసిస్తూ మాట్లాడాడని విన్నప్పుడు మనసు చివుక్కుమన్నది. అదే ప్రధాని రాజీవ్ గాంధీ నెల్లూరు సభలో గోపాలరెడ్డిగారి పరోక్షంలో ఆయన్నుగూర్చి ఎంత గొప్పగా మాట్లాడారో మనందరికీ తెలుసు గదా! గోపాలరెడ్డిగారు విశాలహృదయులు, రాగద్వేషాలకు, తన పర భేదాలకు అతీతులు. అందువల్ల ఈ లోటుపాట్లు ఆయన మనసుకుకూడా వచ్చి వుండవు; కాని ఆయన అంతస్తును అందుకోలేని సామాన్య కాంగ్రెస్ వాదులకు, ఆయన అభిమానులకు మాత్రం తీరని ఖేదాన్ని కల్గించింది; తాము అవమానితులమైనట్లు వారు భావించారు.

అసలు గోపాలరెడ్డిగారు అననుకూలమైన స్థితిలో అంతదూరం ప్రయాణించి ఆ సభలో పాల్గొనవలసిన అవసరం ఏమి కలిగింది? ముఖ్యమంత్రిగారు స్వయంగా ఏమైనా ఆహ్వానించారా? ముఖ్య అతిధి అనేపేరు ఆహ్వాన పత్రికలలో ఏమైనా వేశారా? అవేమీ వున్నట్లులేదే! సోమశిలతో తనకు ప్రత్యేక అనుబంధమేమైనా వున్నదా? సోమశిల ప్రాజెక్టును ఒకసారి చూడాలనే అభిలాష కలిగిందా? అనుబంధమున్నా, చూడదలచుకున్నా రామారావు ప్రారంభిస్తున్నరోజే, ఆ తెలుగుదేశం వేదికపైనుండే చూడవలసిన అవసరం ఏమికలిగింది? - ముందుగాని, వెనుకగాని

—కొరవ 8 వ పేజీలో

SEARLE వరి రైతులకు ముఖ్య గమనిక

వరిపైరులో వచ్చు కలుపును నిర్మూలించుటకు, నాటువేసిన మరుక్షణము నుండి కలుపుమొలకెత్తక ముందే

ట్రాప్ 50 ఇ. సి. అనే కలుపు నివారిణిని వాడండి

మరియు అధిక దిగుబడులను పొందండి

సర్ల్ వారి అత్యుత్తమ కానుక ట్రాప్ 50 ఇ. సి.

ఉత్పాదకులు :
సర్ల్ (ఇండియా) లిమిటెడ్,
(అగ్రోకెమికల్స్ డివిజన్)
21, డి. సుఖదేవాలా మార్గ్,
బొంబాయి - 400 001.

పంపిణీదారులు :
M/s. రామకృష్ణ ఫెర్టిలైజర్స్,
(పినాకినీ సూపర్‌మార్కెట్ ప్రక్కన),
ట్రంక్ రోడ్,
నెల్లూరు - 524 001.



శ్రీ సాయి
కుట్టుపని పాఠశాల
16/184, ముంగమూరువారివీధి, నెల్లూరు-1
టైలరింగు, ఎంబ్రాయిడరి మరియు ఫ్లోరా స్పెషల్ ఎంబ్రాయిడరి నేర్పబడును. (స్త్రీలకుమాత్రమే)

జమీన్‌రైతు

అగర్వాల్ నిరాకరించాలి!

లోకాయుక్తగా జస్టిస్ రాజేంద్రనాథ్ అగర్వాల్ నియామకమే కాదు, ఆయనకూడా వివాదాస్పదుడైనాడు. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు ఈ నియామకం విషయంలో చూపిన తొందరపాటుతనం, అగర్వాల్ విషయంలో ప్రదర్శించిన ప్రత్యేకాసక్తి, చేసిన రభస దీనిని పెద్ద రాజకీయసమస్య గావించాయి. వివాదాలకు అతీతంగా, సర్వసమ్మతంగావుండవలసిన ఈ న్యాయవ్యవస్థ వీధులపాల్జేయబడింది, విలువలేకుండా గావించబడింది. అగర్వాల్ న్యాయదృష్టి గలవారైనా; రామారావుపట్ల వ్యక్తిగతమైన అభిమానం లేనివారైనా ఈ వివాదకర వాతావరణంలో ఆయన నియామకం జరిగితే అది వివాదాస్పదంగానే కొనసాగుతుంది, దానితీర్పు ప్రతిది అనుమానాస్పదంగానే వుండబోతుంది.

లోకాయుక్త నియామకంలో గవర్నరును గబ్బుపట్టించడానికి, తద్వారా గవర్నరు వ్యవస్థను అప్రతిష్ఠపాలు గావించడానికి, కాంగ్రెస్‌మీద దుమ్ముచల్లడానికి ఈ సమస్యను రామారావు పూర్తిగా వుపయోగించుకోదలచాడు. తొలుతతొలుత మంత్రివర్గ సిఫారసును కప్పుమూసుకొని ఆమోదించకుండా ఇతర పెత్తనాలు ఈమెకెందుకు అని శ్రీమతి కుముద్‌బెన్ జోషీమీద ప్రజలు, ప్రతిపక్షాలు దురభిప్రాయపడ్డారుగాని, నిదానంగా విలంబనకారణాలు ఒకటొకటి బయటకు వస్తూ, ముఖ్యమంత్రి అబద్ధాలతో అందరినీ ఎట్లా పెడత్రోవ పట్టించగలిగాడో అనేది ఇప్పుడిప్పుడు తెలిసికోగలుగుతున్నారు. గవర్నరు తన అధికారాలకు మించి వ్యవహరించిందా, ముఖ్యమంత్రి ఈ విషయంలో అనుసరించవలసిన పద్ధతులు అనుసరించాడా అనేది నిష్పాక్షిక విచారణలోకాని వెల్లడికావు. అగర్వాల్ నియామకం విషయంలో ఇంత పట్టుదల చూపడంలో రామారావుకు ఏదో స్వప్రయోజనం వుందని అనుమానించడానికి ఈ ఒక్క వాస్తవం చాలు: మహిళా బహిర్భూములకు, చాకిరేవులకుకూడా 'తెలుగు' లోక విధిగా తగిలించే ముఖ్యమంత్రి, ఎక్కడోవున్న తెలుగుతెలియని అగర్వాలాను ప్రతితరవ తీసుకరావడంలోని అంతర్యమేమిటి? ఆలోచించండి!

లోకాయుక్త నియామకం విషయంలో తప్పొప్పులు నిర్ణయించడం ఇక్కడ మా వుద్దేశ్యంకాదు. కాని ఈ వివాదసృష్టికర్త ముఖ్యమంత్రి అనేది ఆయన ప్రకటనలు, ఒకటొకటిగా తర్వాత వెల్లడవుతున్న విషయాలు చాటుతున్నాయి. మొదట అగర్వాల్ నియామకం మంత్రివర్గ నిర్ణయం అనే అభిప్రాయం కల్గించాడు. తర్వాత మంత్రివర్గం తీర్మానించలేదని, తన నిర్ణయమే మంత్రివర్గ నిర్ణయమని మాట మార్చాడు. అగర్వాల్‌ను లోక్ ఆయుక్తగా నియమించి, ఆయనకు ముందురోజు రాత్రి స్వాగతవిందు ఏర్పాటుచేసి, దానికి గవర్నరునుకూడా ఆహ్వానించి, 15 తేది పదవీస్వీకారోత్సవానికి పాస్‌లుకూడా పంపకంచేయించాడు; ఇవన్నీ గవర్నరు ఆమోదం రాకముందే జరిగిపోయాయి. మొన్న మాజీమంత్రి కేశవరావు ప్రకటననుబట్టి- అసలు లోకాయుక్తగా నియుక్తుడయ్యే న్యాయమూర్తి పేరులేకుండానే గవర్నరుకు ఫైలు పంపబడిందట; కేశవరావు ప్రకటనను ప్రభుత్వ ప్రతినిధి ఎవ్వరూ ఖండించలేదు. ఈవిధంగా వెలుగుచూడని లోటుపాట్లు ఎన్నోవున్నట్లు అనుకోవలసివస్తున్నది. వీటన్నిటిని మరుగుపరచి ప్రజలనే కాకుండా, ప్రతిపక్షాలనుకూడా కప్పుకప్పి గవర్నరును గలభాపట్టించి ముఖ్యమంత్రి రాజకీయ ప్రయోజనాన్ని పొందజూచాడు; ఢిల్లీలో ప్రధాని ఇంటిని ముట్టడించడంద్వారా జాతీయ అంతర్జాతీయ వార్తా ప్రాధాన్యం పొందినట్లు, లోకాయుక్త వ్యవహారంద్వారాకూడా రామారావు దేశప్రజలదృష్టిని ఆకర్షించదలచాడు. "ఆరుకోట్ల ప్రజల ప్రతినిధి"నైన తనముందు గవర్నరెంతడు అనే నిరంకుశ ధోరణికూడా రామారావు మాటలలో వ్యక్తమవుతుంది.

ఈ విషయాలెట్లావున్నా, హైకోర్టులో అగర్వాల్ ఏవిధంగా అఫిడవిట్ ఇచ్చివున్నా ఆయన వివాదాస్పదుడైనాడు; ఇప్పుడేకాదు అంతకుముందుకూడా ముఖ్యమంత్రికి వ్యక్తిగతంగా సన్నిహితుడనే అపవాదుకు గురియైనాడు. అటువంటివ్యక్తి గవర్నరు ఆమోదించి లోకాయుక్త అయినా ఆయనకుగాని, ఆ స్థానానికిగాని గౌరవం విలువ ప్రతిష్ఠ వుండవు. అందువల్ల ఆయన తనకుతానుగా ఈ నియామకాన్ని నిరాకరించి వెనుదిరిగిపోవడం ఉత్తమం!

జమీన్‌రైతు

2-12-1938

20 పేజీలు అణా

50 ఏళ్ల క్రితం ఈ వారం

మౌలానా షౌకతాలీ అస్తమయం

26 తేది ఉదయం 9-30 గంటలకు న్యూఢిల్లీ యందు స్వర్గస్థులైరని విను టకు విచారించని భారతీయుడుండడు. సహాయ నిరాకరణంలో పోరాడిన ప్రసిద్ధనాయకులలో వీరొకరు. 19సం॥ క్రిందట అసహాయోద్యమందు వీరు చేసిన సేవ ప్రఖ్యాతమైనది.

సోదరుడు మహమ్మదాలీతోకూడా గాంధీగారివెంట దేశమంతటను సంచరించి హిందూముస్లిం సఖ్యతకు ప్రచారం చేసిరి. ముస్లింలీగు కాంగ్రెస్ నుండి విడిపోయిన తరువాత అలీ సోదరులు జాతీయ పక్షమును ఓడిరి. రెండు చేబిలు సమావేశమునకు ముస్లిముల పక్షాన వెళ్ళిరి. అవసానకాలంలో కేవలం ముస్లింలీగు ప్రచారమునకే వినియోగించిరి. వీరి అస్తమయం వలన ముస్లిం ప్రపంచానికి, దేశానికి గొప్ప లోటు కలిగినది.

జమీందారీ విచారణ రిపోర్టు

ప్రభుత్వంవారిచే ప్రకటింపబడిన జమీందారీ విచారణ కమిటి నివేదికను గురించి యీనెల 18 తేది లోపుగ ఆంధ్రరాష్ట్రీయ జమీన్‌రైతు సంఘము చర్చించునదనియు, అంతవరకును దీనిని గురించి వ్యక్తిగతంగా ఎవరును అభిప్రాయమీయగూడదనియు ఆంధ్రరాష్ట్రీయ జమీన్ రైతు సంఘాధ్యక్షుడు శ్రీ బెజ్జప్రెగడ మందేశ్వరశర్మ గారు ప్రకటించుచున్నారు.

గాలివాన

24 తేది గాలివాన ఆరంభమై 25 తేదిన ప్రచండంగా చెలరేగి కృష్ణ, గోదావరి, విశాఖపట్నం, గుంటూరు జిల్లాలలో అపారమగు నష్టం కలిగించింది. కృష్ణజిల్లాయందుప్రాగమంతయు మహా రు 20 మైళ్ళ లోపలవరకు నాశనం చేసింది. సముద్రంపొంగి గోదావరి నదిగుండా తీవ్రమైకి దుమికెను. వేనకువేలు పూరిండ్లు నేలమట్టమైనవి. పెంకుటిండ్లకు,పశువులకు విశేష నష్టం కలిగినది. కోసినపైరు, నిలువనవుండే పైరు నాశనమైనది. పశుగ్రాసమునకుకూడా కరువగుచున్నది. బీదసాదలు నిలువనీడలేక తిండి లేక అల్లాడు చున్నారు.

నెల్లూరుముచ్చట్లు

(విమర్శకుడు)

జిల్లాబోర్డు ఎలక్షనులో - కల్యాణ రావు, నారసింహారెడ్డి, దువ్వూరు నారాయణరెడ్డి యీ ముగ్గురు కాంగ్రెసుకు యిద్దారరసీ. ఒక్కస్తంభం అనుకున్న కందుకూరుడివిజన్ హరిజనుల రెండు ఓట్లు ఆటుపోయినవని రూఢివార్త.

ఎన్ని నిరుత్సాహాలున్నా కల్యాణరావు ఓటు దువ్వూరువారు ఏమైనా అటు పోవడానికి ఆస్కారంలేదు కావున ఇది సందేహానికి అస్కారం లేదని మా గట్టివాదం.

దువ్వూరు నారాయణరెడ్డిగారు, ముందురోజు జస్టీసు క్యాంపు వారికి ఓటు ఇచ్చేను అనిచెప్పివచ్చి మరురోజు వుదయమే వారి అభ్యర్థనగూడా లేకుండా గోయిందన్న పాదాలకు నమస్కరించాలసిన కారణం అతనికేమీ లేదు. కావున అతని ఓటును అనుమానించనక్కర్లేదు.

నారసింహారెడ్డి, వెంకయ్యనాయుడు మాదిరి లెక్కతెలియని యంగళప్ప కాదు. గెలిచేపక్షానికి ఓట్లు యివ్వాలని అతని సంకల్పం- లెక్కబెడితే అవతలపక్షంలో ఒకటి తక్కువగా తేలింది. కాంగ్రెస్ మెజార్టీవుందని స్పష్టంగా తేలినందున నారసింహారెడ్డి కాంగ్రెస్‌కే ఓటుచేశాడు.

కొండాయపాళెం రైలుస్టేషన్

కొండాయపాళెం రైలుస్టేషన్ 1 తేది నుండి ప్రారంభించారు. మెయిలు, ఎక్స్‌ప్రెస్ నిలవవు. ప్యాసింజర్లన్నీ నిలుస్తవి.

నెల్లూర్లో స్టేషన్‌బెట్టి కొండాయపాళెం అనడం అపస్మారకం. మునిసిపాలిటీవారు తీర్మానించినట్లు నెల్లూరు సౌత్ అనడంబాగావుంది. పద్మనాభయ్యగారూ కొంచెం కుంచె ఆడించి ఆందోళన సాగించవయ్యా!

స్వాతంత్ర పార్కులో గంజాయి పొగలు!

నెల్లూరు టౌనులో మందుల షాపుల్లో డాక్టర్ల అనుమతి లేకుండానే 'కాంపోజ్' వంటి మత్తుకల్గించే మాత్రలను విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఈ అమ్మకాలు నెల్లూరుకే పరిమితం కాకుండా మండలాలకు, గ్రామాలకు ప్రాకుతున్నాయి. ఒకప్పుడు డాక్టర్ల వ్రాస్తేతప్ప సామాన్యులకు ఇవ్వమని చెప్పే మందులషాపు యజమానులు ఇప్పుడు ఎన్ని కావాలన్నా ఇస్తున్నారు,

ఇదిలావుండే-మన స్వతంత్ర పార్కు ఎక్కువగా గంజాయి ప్రియులకే వుపయోగపడుతున్నది. సాయంత్రంపూట ప్రశాంత వాతావరణంకోసం అక్కడికెళితే ఈ గంజాయి ప్రియులు బల్లలను ఆక్రమించి, గంజాయి అంటే తెలియనివారికి సైతం ఆసక్తి కలిగించేవిధంగా రైలింజనులా 'గుప్పు గుప్పు'మని పొగవదలి వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారు.

వీరి నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోనిపక్షంలో అభివృద్ధిలోకి రావలసిన యువత నిర్వీర్యమైపోయే ప్రమాదంవుంది. పోలీసు అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్లు వెంటనే కఠినచర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

నెల్లూరు —ఎ. సూర్యప్రకాశరావు.

కొడవలూరు గిరిజనులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలి!

మండల కేంద్రం అయిన కొడవలూరులో పి. నల్లప్ప, డి. బంగ్లా ఎదురుగా వున్న యస్.68 సెంట్లు మాగాణిభూమిని ఇండ్లస్థలాలకుగాను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈభూమిని గిరిజనులకు ఇతరకులాలవారికి 31.8.86 తేదిన ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారు.

కాని పేదలకు యిచ్చిన ఈ స్థలాలను సర్వే చేసి పంచకుండా, ఈస్థలంలోనే మండల ఆఫీసు కట్టించి పేద గిరిజనులకు ప్రభుత్వం ద్రోహంచేసింది. దీనికి దక్షిణంగావున్న పాతగిరిజనకాలనీలో ఇరుకు

జనవాణి

ప్రదేశంలో నివసించే 35 గిరిజనుల కుటుంబాలకు తూర్పుగావున్న స్థలాలు ఇచ్చారు. వీటిని సర్వేచేసి పంచమంటే, ఆ స్థలంలో ఆసుపత్రికట్టాలని మండల రెవిన్యూఅధికారి చెబుతున్నాడు. గిరిజనులకు యిచ్చిన ఇండ్లస్థలాలను వెంటనే సర్వేచేసి పంచవలసిందిగా కలెక్టరుగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

విడవలూరు —షేక్ సాలారుద్దీన్

ఎంతకాలం ఈ నిరీక్షణ?

దాదాపు 1984 సం. నుండి జి. ప్ర. ప. పాఠశాలలయందు ఉపాధ్యాయ నియామకాలు జరగలేదు. ఉపాధ్యాయులులేక ఎన్నో ప్రాథమిక పాఠశాలలు అనేక గ్రామాలయందు మూతబడి వున్నాయి. ఎంతోమంది అర్హత కల్గిన నిరుద్యోగ

—కొరవ 12వ పేజీలో

గొప్ప తగ్గింపు ధరలతో

BPL-TV-VCR

ఎల్లప్పుడు అత్యుత్తమం!



VHR-1110

HQ VHS రూ. 13,996-70

• 8801 LAR MONITOR CTV WITH FULL REMOTE Rs. 11,751-80

• 8061 LT CONVENTIONAL CTV WITHOUT REMOTE Rs. 9,738-20

SAINATHAN & Co.

NELLORE Phone: 5078

శ్రీనివాసులు రెడ్డి నెల్లూరు ప్రసంగం షరామామూలే!

శీనయ్యసేన మొన్న 28 తేది తం పెట్టిన నిరసనవర్ధంతి అనుకున్నదానికంటే బాగా జరిగింది. తన మేనల్లుడు శ్రీ బోప రెడ్డి తిమ్మారెడ్డిని ముందుంచి దించడానికి తెలుగుదేశం చేస్తున్న ప్రయత్నాలను నిరసించడానికి ఏర్పాటు చేసిన ర్యాలీ ఇది. జిల్లా మండలాధ్యక్షుడు శ్రీ కొమ్మి లక్ష్మయ్యనాయుడుపై జరిగిన హత్యా ప్రయత్నాన్ని ఖండించడంకూడా వనిలో వనిగా తలపెట్టారు.

వల్లపట్ల శ్రీనివాసులురెడ్డి కేబినెట్ మంత్రిగా ఎగిరిపోయిన తర్వాత నెల్లూరు టౌనులో జరిపిన రెండవసభ ఇది. రెండింటి మధ్య రాదాపు ఏడాది ఎడం వుండడంతో కొత్తగా సభ పెట్టినట్లే జనం వేలంవెర్రిగా వచ్చారు. శీనయ్యకు జిల్లాలో కుడిఎడమ భుజాలుగా వుంటున్న శ్రీ కోదూరు శ్రీరంగారెడ్డి, శ్రీ రావెల అంకయ్యగౌడ్ తమ శక్తిమేరా జనసమీకరణ చేసినట్లున్నారు.

ముందుగా టౌనులో పెద్ద ఊరేగింపు! చిన్నఊరాడు. త్రంకు రోడ్డు వగైరా ప్రధాన వీధులగుండా నాయకులందరూ ఊరేగారు! టౌనులో శ్రీనివాసులు రెడ్డి పేరిట కాకుండా, మాదాసు గంగాధరం పేరుతో స్వాగత తోరణాలు వెలియడం విశేషం. పైగా 'నెల్లూరుజిల్లా కాపునాడు యువజన సంఘం' పేరుతో వున్నాయవి! జిల్లాలో కాపునాడు ఎప్పుడు ఏర్పడిందో మరి!

సభావరణం జనంతో కిటకిటలాడింది. రత్నం ఫ్యాక్టరీ ఛైర్మన్ శ్రీ సామంతు సుబ్బారెడ్డి, కోదూరు శ్రీరంగారెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి తదితరులంతా సుదీర్ఘోపన్యాసాలు చేశారు. అందరికంటే ఆసక్తిదాయకమైన ప్రసంగం రావెల అంకయ్యగౌడ్‌ది! తనదైన పరిభాషలో ఆయన మాట్లాడిన మాటలలో ఎవర్ని తిట్టాడో, ఎవర్ని పొగిడాడో ఎవరికీ అర్థంకాలేదు. ఆఖరకు శ్రీనివాసులురెడ్డిని కూడా వదలిపెట్టలేదు తన తిట్లగుళికలు తీర్చుకోవడానికి!

మాదాసు గంగాధరంగారు 'ఆమీరా రైతు'పై వీరావేశం వ్యక్తంచేశారు. తాను ఏ ముఖ్యమంత్రికీ పడిగాపులు కాయలేదట. అమ్మ పుట్టింటి ఘనత మేనమామ ఇంట్లోచెప్పి ప్రయోజనమేముంటుందో మరి!

చివర్న శ్రీనివాసులురెడ్డి వంతు వచ్చేసరికి జనంలో ఓపిక నశించింది. గుంపులు గుంపులుగా లేవడం మొదలుపెట్టారు. పాపం శీనయ్య మైకులో అందరికీ వినయాతి వినయంగా విన్నవించుకున్నాడు. లేవ వద్దని!

—తరువ 8వ పేజీలో

సింహపురి

• స్మృత్యంజలి •



అమరజీవి

కూరపాటి రామచంద్రారెడ్డిగారు

M.A.B.L.

తిప్పరాజువారివీధి - నెల్లూరు.

పరమపదించి పదమూడు సంవత్సరాలు

వారి పదమూడవ వార్షిక సంస్మరణ దినం

డిసెంబరు 6వ తేది

దుట్టూ ఉన్న చీకటిని తిట్టగలరందరూ
చిన్న కొవ్వొత్తిని వెలిగించేవారు చాలకొద్దిమంది
తన జీవితమంతా ఆ దీపాలను బాగుచేయ
ప్రయత్నిస్తూ ఎన్నో జ్యోతులను వెలిగించిన
మహానుభావుడు.

సోదరి : డాక్టర్ కె. రాజమ్మ, M.D.,D.C.H.,
సివిల్ సర్జన్(రిటైర్డ్) పిల్లల స్పెషలిస్టు
28/1222, వస్త్రభాండాపేట, నెల్లూరు ఫోన్ : 5787

పద్యాలు గేయాలు

రక్తదాత

- వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్ -

ఎవ్వాని తలపులో ఎనలేని కారుణ్య
 భావాల పూదోట పల్లవించు
ఎవ్వాని డెందమ్ము ఎల్లవేళలయందు
 పదుల సేవలలోన పరవశించు
ఎవ్వాని చూపులో ఘనమడించిన ప్రేమ
 బాధనొందెడు రోగి సేదదీర్చు
ఎవ్వాని త్యాగమ్ము ఇలలోన తులనేని
 జహమానమై కొత్త బ్రతుకునిచ్చు
అతడు విశ్వమానవకోటికి ఆప్తజనుడు
మహిత మానవతాపథ మార్గదర్శి
ఇలను మరియొక జన్మంబునిడు విధాత
రాగసంజీవన ప్రదాత రక్తదాత.

శిధిలాన్ని శిఖరంగా!

* సీ. నారాయణరావు *

పదిలమైన స్థితి ఉండే
పదిమంది తోడైతే
ప్రతికూలత ఎదురైనా
పగ్గం పట్టొచ్చుగాని,
అస్తవ్యస్త పరిస్థితిలో
అగ్రము సంధింపగల్గు
అతి సాహస సేనాపతి
కాంగ్రేసుకి కావాలని,
'నేదురుమల్లి'కి
నేడే సారథ్యం ఇచ్చారు!
జీర్ణ కళేబరంలోకి
జవసత్వాలు తెచ్చారు!
కానికాలమెదురైనా

—తరువ 11వ పేజీలో

చూడడానికి కనులు లేకున్నా బాపిరాజు నవలలపై చక్కటి పరిశోధన చేశాడు!

శ్రీ మన్నవ సత్యనారాయణ "శ్రీ అడివి బాపిరాజు నవలాసాహిత్యము సింహావలోకనము" అనే విషయంపై పరిశోధనచేసి డాక్టరేటు పొందిన పరిశోధకుడు. ఆయన అంధుడు. కళ్ళున్నవాళ్ళు పరిశోధనలు చేసి డాక్టరేట్లు పొందడం సహజం; కాని చూపు లోపించిన మన్నవ శ్రీ బాపిరాజు నవలలపై పరిశోధనచేసి డాక్టరేటు సంపాదించడం చెప్పుకోదగ్గ విషయం. మన్నవ ఎమ్. ఎ. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు.

వర్తమానకాలంలో నవలా సాహిత్యానికి వున్న ప్రచారం మరి ఏ సాహిత్య ప్రక్రియకు లేదనడం అతిశయోక్తికాదు.

డాక్టరు మన్నవ సత్యనారాయణగారిని గురించి కవి పండితుల అభిప్రాయములను గమనింపుడు.

> డాక్టర్ ఉన్నవ సత్యనారాయణకు వాకాటి పెంచలురెడ్డి ప్రశంస!

"ఇతరుల తనకు తెలపకుండానే తెలుసుకోటానికి వ్యక్తితో అంతర్ దృష్టి అవసరం. బాహ్యదృష్టి వున్నవారితో

—తరువ 11వ పేజీలో

ఆహ్లాద రుచిరం- ఆస్వాద మధురం!

"భక్తిసౌరభం" అనే ఈ గ్రంథం 32 గేయ ఖండికల కవితాసంకలనం. భక్తి సుమాలనుండి వెల్వడిన కవితా పరిమళాలివి. రచయిత శ్రీ సురభి నరసింహం; వి. ఆర్. కళాశాలలో ఆంధ్రోపన్యాసకులు. పత్రికలలో అప్పుడప్పుడు ప్రచురించిన ఖండికలన్నింటిని క్రోడీకరించి పొత్తముగా రూపొందించాడు. పలు పద్యాలను గేయాలను వ్రాయడం, వాటిని సభలలో శ్రవణపేయంగా గానం చేయడం వీరికి అలవాటు. వీరి కవితలన్నింటిలో భక్తి అంతర్వాహిని. సర్వేశ్వరుని స్మరించడం వల్ల ద్రవించిన మనస్సులో ఏకధారగా బయల్వెడలిన వికారావృత్తియే భక్తియని మధుసూదన సరస్వతి చెప్పారు. కలియుగంలో చిత్తశాంతికి భక్తియే శరణ్యం.

వీరి కవితలో నవవిధ భక్తులు తొణికిసలాడుతున్నాయి. గొప్పవారిని పూజించడం మన విద్యుక్త ధర్మమనే భావాన్ని ఈ కవితలో ధ్వనింపచేశారు. వీరి కవితలు ఆర్ష సంస్కృతికి పట్టుగొమ్మలై ఇహపరములకు తారకములయినవి. మృదు మధురమయిన శైలి, శ్రవణపేయమయిన

—తరువ 10వ పేజీలో

> గ్రంథ సమీక్ష
> **భక్తిసౌరభం**
> రచయిత:
> **సురభి నరసింహం**
> తెలుగు లెక్చరర్
> 16/155, మధ్వపతివారివీధి, నెల్లూరు
> వెల: ఐదురూపాయలు
> సమీక్షకుడు:
> **డా. ఉడాలి నరసింహశాస్త్రి**
> ఎం. ఎ., పిహెచ్. డి.

అతి తక్కువ ధరలో కలర్ టి.వి.

BELTEK

THE ZERO-DEFECT T.V.
(I.T.T - W. German Technology)



EURO-007
51 Cm. Colour
ధర రు. **7775/-**

Available also
Beltek Colour TV Core Model Euro-707
B & W 20" & Portble Models with
attractive Prices

అథరైజ్డ్ డీలర్ :

వినా ఎలక్ట్రానిక్స్

(అశోకా హోటల్ ఎదురుగా)
ట్రంకురోడ్డు - నెల్లూరు.

చిప్పలేరులో తొమ్మిది మంది సజీవ జలసమాధి!

కావలిదాకా బాగ్వంటి చిన్నె నడిమంత్రంలో 27 లేది మధ్యాహ్నం ఒక నాటు పడవ తోల్తాడ్డి 9 మంది సజీవంగా జలసమాధి అయిపోయారు. వారితోపాటుగా కొందయ్యకూడా మృతిచెందాడు. అతడు మంచి ఈతగాడు. కాని తనను వాడిను మనిషిని అవావిని తొంగదోసుకోలేక పోయాడు. చిప్పలేరుకి ఉప్పసీరు ఎగదన్నిందట. ఆ ప్రవాహ పరవడిని ఆ చిన్నపడవ తట్టుకోలేకపోయినట్లుంది.

పైగా పడినుండిని మించి భరించలేని చిన్నపడవఖది. సాధారణంగా లోపలకు లేకేసిదిని దళ్ళాతోపిసిపోస్తుంటారట. దడ్డి వల్ల ఆరోజు అది జరగలేదు. అందులోకిది పడవవాంగానే, నీళ్ళు లోపలకు ప్రవేశించి ముంచేసింది.

ప్రమాదం జరిగిన తర్వాత కలెక్టరు శ్రీమతి ప్రిసిసుధా, ఎస్.పి. పూర్ణచంద్ర రావు తదితరులు వెళ్ళి ప్రమాద స్థలం సందర్శించారు.

ఈ ఘటనలో మృతిచెందినవారి వివరాలివి—

గుండెతోయిన పెనుకొండయ్య (60), పులి వెంకాయమ్మ (20), రమణమ్మ (40), కోటమ్మ (60), చన్నుతోయిన కోదెళ్ళ రమ్మ (12), నారాయణమ్మ (14), కోటి శ్యామ (15) గద్దగుంట లక్ష్మీకాంతమ్మ (18), ఎండేట కాంతమ్మ (58).

బస్సులు, లారీల వంటి వాహనాల పరిస్థితిని సంబంధించి ఒకటి రెండుసార్లు పరిశీలించి సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల పడవ ప్రమాదాలు ఎక్కువై పడుల సంఖ్యలో సామాన్య ప్రజలు ప్రాణాలు పోగొట్టుకొంటున్నాడు. అందువల్ల నదుల్లో, వాగుల్లో ప్రజలు రవాణాకు వుపయోగింపబడుతున్న పడవలకుకూడా లైసెన్సువద్ధతి ప్రవేశపెట్టడం అవసరం.

★

కాంగ్రెస్ సాయం

ఏర్పాటుమండలంలో మృతులకు రాష్ట్రీయ కమిటీవరపున ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలచొప్పున ఆర్థిక సహాయం పార్టీకండాడు శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి. 29 లేది ఉదయం కావలి ఎమ్మెల్యే శ్రీ కలికి యానాదిరెడ్డిద్వారా పీడిని మృతుల కుటుంబాలకు అందజేశాడు. మాజీ ఎమ్మెల్యే శ్రీ సి. వి. శేషారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మెట్టా చంద్రశేఖరరెడ్డి, కావలిటౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి ప్రభృతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జనార్దనరెడ్డి పిసిసి అధ్యక్షుడు కాగానే గోదావరిజిల్లా ఎనమదుద్ర డ్రెయిక్‌లో జరిగిన ప్రమాద కారిడు లకూ సహాయం ప్రకటించాడు. జనార్దనరెడ్డి కొత్త అధ్యక్షుడైన తర్వాత వీర్వరించిన కొత్త సాంప్రదాయమిది! ఆపదలోవున్న ప్రజలకు దగ్గరయ్యే సత్కార్యం ఇది!

పోవడంతో సీటి అడుగుకు చేరిపోయాడు. అతడు భారీగా వుండటంచే మరికొంచెం ఆయినా ప్రాణాలతో గట్టుకుచేర్చుకుండే వాడని చెప్పారు.

ఈలోగా దూరంగా చేపలు పట్టుకుంటున్న పద్దువాళ్ళవర్చి, అన్ని మృతదేహాలను వెలికితీశాడు. చనిపోయిన వారందరూ యాదవులే. వర్షంకురిసిన వారందరినీ కావలి ఆస్పత్రిలోచేర్పించి, రక్షిస్తు చేయించారు.

బంగాళాఖాతంలో పుట్టిన వాయుగుండం వల్ల ఆరోజు సముద్రపుటలలు ఎక్కువగా వుండి, చిప్పలేరుకి ఉప్పసీరు ఎగదన్నిందట. ఆ ప్రవాహ పరవడిని ఆ చిన్నపడవ తట్టుకోలేకపోయినట్లుంది.

ప్రియుడితోకల్సి భర్తను చంపి శవాన్ని మూడుమైళ్ళు మోసి బావిలో వేసిన మహాసాధ్వి!

పాతిమా కేసుతీర్పుని కోర్టుబయటకు రాగానే డి. ఎస్. పి. శ్రీ నరసింగరావు మరొకవార్త చెప్పినవేశాడు. సాధ్యంలేనంగా పాతిమాకు స్వయాన సోదరి అనరగిన మరొక పాతకి మనవరిత్రను వివరించాడు.

వెంకటాచలం మండలం కొమ్మలపూడి గ్రామానికి చెందిన ఎలగల బుజ్జమ్మ (35) అనే వివాహిత శ్రీమతి, వేపురు శ్రీహరి (30) అనే రైల్వే ఉద్యోగి లాలాచాలాగా అక్రమసంధం వుండట. ఇది ఆమెభర్త చిన్నస్వామయ్యకూ తెలుసు, అయితే వీరిద్దరి కామవృత్తి కృతిమంద దంతో శ్రీహరిని తనయింటికి రావద్దని మస్తానయ్య హెచ్చరించారట. అయినా రాకపోకలు ఆగినట్లులేదు. ఫలితంగా తరచు కలతలు, కలహాలు సామాన్యమై పోయాయట.

తమస్వేచ్ఛకు అడ్డంగావున్న మస్తానయ్యను అంతమొందించాలని శ్రీహరి నిర్ణయించాడట. 14 లేది రాత్రి మస్తానయ్య ఇంట్లోనే ఆతడ్ని హతమార్చినట్లున్నాడు. ఈ హత్యలో బుజ్జమ్మకు భాగమున్నదని వదంతి.

చంపేసిన తర్వాత వీరిద్దరూ కలిసి మస్తానయ్య శవాన్ని ఒక గోతంలోమూటకట్టారట. అక్కడి నుంచి, మూరు మైళ్ళ దూరంలోవున్న పాడుబడిన రైల్వేక్వార్టర్ వరకు అర్ధరాత్రి సమయంలో, మోలాం వెంబడి మోసుకొనివెళ్ళారట. శవానికి కాళ్ళు బండరాయి కట్టి, ఒక బావిలో పడవేశారట.

తర్వాత బుజ్జమ్మ హత్యవిషయం తనకేమీ తెలియనట్లు నటించి, తనభర్త కన్పించడం లేదని పోలీసులు ఫిర్యాదు కూడా చేసిందట! గ్రామంలోకూడా తనభర్త ఎక్కడికో వెళ్ళిపోయాడని చెప్పిందట.

27 లేది వరకు - అంటే 14 రోజులు ఈ హత్య వార్త వెలికిరాలేదు. 27 లేది ఉదయం కొందరు పశువుల కాపర్లు కావినుండి దుర్వాసన రావడం గమనించి

కొమ్మలపూడిలో మరో 'ఫాతిమా'!

గ్రామంలో చెప్పారట. ఇది తెలిసి పోలీసులు రంగప్రవేశంచేసి నీళ్ళు తోడించే సరికి ఉబ్బిపోయిన మస్తానయ్య శవం బయటపడింది.

28 లేది ఉదయం డిఎస్పి శ్రీ నరసింగరావు కొమ్మలపూడి వెళ్ళి బుజ్జమ్మను నిందితురాలిగా ఆమె అంతా చెప్పేసినట్లు చెప్పేసినట్లు. అయితే ఈ హత్యతోనీకేమీ సంబంధం లేదని, పోలీసులకు సహకారం అందిస్తే తననూ చంపేస్తానని హరి బెదిరించడంతో భయపడిపోయినట్లుకుని వున్నానని ఆమె డిఎస్పికి చెప్పిందట పావం!

★

జిల్లావార్తలు

కొరవలూరులో ఇళ్ళస్థల ఆందోళన

కొరవలూరు మండలంలోని దక్షిణ గిరిజన కాలనీ నివాసులు 22 లేది తమ కాలనీలో శాశ్వత గృహాలను నిర్మించాలని కోరుతూ ఒక ప్రదర్శన జరిపారు. అనంతరం మండలాధికారిగారికి, మండలాభివృద్ధి అధికారిగారికి వినతి పత్రాలుకూడా సమర్పించారు.

విక్రయంటు యువకునిపై దాడి

విక్రయంటులో 25 లేది ఒక వర్గం మరొక వర్గంపై మారణాయుధాలతో దాడి జరిపినందువల్ల తీవ్రంగాగాయపడ్డారట. గాయపడ్డ తీవ్రంగాగాయపడ్డారట. గాయపడ్డ తీవ్రంగాగాయపడ్డారట. గాయపడ్డ

[illegible]
విశ్లేషకుడు

జనార్దనరెడ్డి

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ [illegible] జనార్దనరెడ్డి 4 తేదీ ఉదయం 7.30 కు తిరుపతిలో [illegible] 8 గంటలకు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు శాసనసభ స్థానాలకు [illegible] కాంగ్రెస్ ప్రస్తుత-మాజీ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, మండలాధ్యక్షులు, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్యుల సమావేశం జరుగుతుంది. పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి విషయం, ఇతర ముఖ్యసమస్యలు చర్చించబడతాయట.

శ్రీ జనార్దనరెడ్డి బహుశా డిసెంబరు రెండవవారంలో నెల్లూరు రావచ్చు. ఇంకా తేదీ నిర్థారణగా తెలియలేదు.

చలి...చలి...చలి!

ఈవారంలో చలి ఎక్కువగావుంది: పగలుకూడా చలిగాలి వీస్తున్నది. గత సంవత్సరం ఈ రోజుల్లో ఇంతచలి అనిపించలేదు. కాని 1987 నవంబరు రెండోవారంలో ఈ సంవత్సరం రాత్రి ఉష్ణోగ్రత ఎక్కువగా ఏమైనా తగ్గిందా అంటే అంత పెద్ద తేడాలేదు. పగటి ఉష్ణోగ్రత కూడా అంతే. అటువంటప్పుడు ఈ వారంలో చలిఎక్కువవడానికి ప్రత్యేక కారణమేమిటి? తమిళనాడు తీరంలో బయలుదేరి ఆంధ్రకోస్తా జిల్లాలను [illegible] ప్రయాణం సాగించి ఒరిస్సా, పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్, అండమాన్ దీవులను ముంచిన తుఫాను ప్రభావమా? వాతావరణ శాస్త్రజ్ఞులు చెప్పాలి! గతసంవత్సరం, ఈ సంవత్సరం నవంబరు 26 నుంచి డిసెంబరు 1 తేదీవరకు పగలు రాత్రి ఉష్ణోగ్రతలు, గాలిలో తేమశాతం దిగువ యిస్తున్నాము—

1987 నవంబరు				1988 నవంబరు		
తేది	పగలు	రాత్రి	గాలిలో తేమశాతం	పగలు	రాత్రి	గాలిలో తేమశాతం
26	30.2	22.3	87/70	30.8	21.0	79/49
27	30.0	21.9	87/54	30.4	19.5	79/61
28	30.0	19.5	68/63	30.0	18.8	70/61
29	30.1	20.4	96/63	30.2	18.5	70/48
30	29.4	20.4	88/60	30.0	17.8	58/59
డిసెం1	28.6	20.2	80/59	30.2	19.1	82/84

గమనిక : కొలత సెల్సియస్ డిగ్రీలు. గాలిలో తేమ పై అంకె పగలు, క్రింద అంకె రాత్రిదని గమనించవలెను.

[illegible] పెట్టుకోవున్నాము: పగలు ఎండ, రాత్రి అడుగంటలు [illegible] పెద్ద పరిశ్రమలకు [illegible] అప్పుడే అమలులోకి వచ్చింది.

ఒకవైపు [illegible] అధికోత్పత్తికి పథకాలు, పరిశ్రమల విస్తరణకు వాగ్దానాలు! రాష్ట్రప్రభుత్వ వ్యవహారం అస్తవ్యస్తంగా వుంది. ప్రక్క రాష్ట్రం నుంచైనా అదనపు [illegible] కరెంటు కొనుక్కొని [illegible] ప్రభూ!

పెద్ద చోరీ

[illegible]పేటలో వ్యాపారరీత్యాన [illegible] ప్రముఖుంలో ఇండిపెండెంట్ ఇల్లుగా [illegible] వప్పులపేటలో 24 తేదీ రాత్రి పెద్ద దొంగతనం జరిగింది. పోలీస్ కథనం ప్రకారం చోరీగ్రస్తమైంది 78½ సవర్ల బంగారునగలు అని. కాని అనధికారికంగా అనుకోవడం 120 సవర్ల నగలు, పదివేల నగదు పోయినట్లు చెప్పుకొంటున్నారు.

వినాయకలాడ్జి ఎదురుగా మిద్దె మీద కాపురమున్న ఎర్రగుంట రమణారెడ్డి ఇంట్లో జరిగిందీచోరీ. ఆయన వూర్లో లేరట. దొంగ వెనుకవైపునుండి తలుపు తీసుకొని ఇంట్లో ప్రవేశించి, నిద్రలో వున్న రమణారెడ్డి భార్యను లేపి, ఆమె చేతనే బీరువా తాళం తీయించి, వున్న వరకు ఊడ్చుకొని గుడ్‌బై చెప్పిపోయాడట.

ఇంతవరకు అరెస్టులేమీ జరగలేదు. క్రైం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీ జేసుదాసు దర్యాప్తు జరుపుతున్నారు.

వర్షం

ఈరోజు (2 తేది) శ్వేతకాంతి ప్రవేశం. కార్తె పెట్టినందుకు గుర్తుగా ఉదయం నుండి జల్లులు జల్లులుగా నాలుగు చినుకులు పడుతున్నాయి. ★

రాజీనామాచేస్తే హుందాగా వుండదా?

నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఛేర్మన్ శ్రీ సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డిపై రేపు (3 తేది) ఉదయం అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తుంది. ఈ సమావేశం జరగకుండా నిలపమని ఛేర్మన్ చేసిన అభ్యర్థనను హైకోర్టు త్రోసిపుచ్చింది. డివిజన్ బెంచికూడా అదేతీర్పు ప్రకటించింది. అయితే తీర్మానంపై ఓటింగు ఫలితాన్ని అప్పటికప్పుడు కాకుండా, 6 తేది తమముందు ప్రకటించాలని ఆదేశించారు న్యాయమూర్తులు.

చంద్రమోహనరెడ్డికి ఈరోజు వరకు మెజారిటీ లేదు; రేపటికి వస్తుందన్న గ్యారంటీలేదు. ఓడిపోయే ఎన్నికలో పాలు పంచుకోవడంకంటే, రాజీనామా గోకి పారేసి గౌరవంగా తప్పుకోవడం ఉచితం కాదా?

సమావేశం కోసం ఇరుపక్షాలు జన సమీకరణ చేస్తున్నాయని, శాంతిభద్రతల సమస్య తలెత్తే ప్రమాదముందని టౌనులో 144 సెక్షన్ అంక్షలువిధించారు. పోలీసు తగిన జాగ్రత్తలో వుంది!

పిలిచారట!

26 తేది సోమశిల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రావలసిందిగా ముఖ్యమంత్రి పిలుపుగా శ్రీయుతులు బెజవాడ పాపిరెడ్డి, [illegible] నారసింహారెడ్డి, ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిగారలుపోయి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిని ఆహ్వానించినట్లు తెలుగుదేశంవర్గాల నుండి తెలిసింది.

అప్పుడే విద్యుచ్ఛక్తికోత!

నవంబరు ఆఖరు అయింది. అప్పుడే వ్యవసాయానికి విద్యుత్ సరఫరా కోత



పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం పునఃప్రతిష్ఠితమైంది. దాదాపు పదకొండున్నర దశాబ్దం సైనిక నియంతల ఉక్కుపాదాల క్రింద నలిగిపోయిన ప్రజానీకం, తిరిగి స్వేచ్ఛావాయువులు పీల్చుకునే అవకాశం చిక్కింది.

పాకిస్తాన్ నూతన ప్రధానిగా స్వర్గీయ భుట్టో కుమార్తె-బెనజీర్ భుట్టో ఈరోజు (2 తేది) ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఆమె, 'పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ'కి తగిన మెజారిటీ లేనప్పటికీ ఎన్నికలలో అతిపెద్ద రాజకీయపార్టీగా అవతరించడంవల్ల అధ్యక్షుడు ఇషాక్ ఖాన్ ప్రభుత్వ స్థాపనకు ఆమెకే అవకాశం ఇచ్చారు.

బెనజీర్ భుట్టో (35) ప్రపంచంలో అతిపిన్నవయస్కురాలైన ప్రధానమంత్రి. దేశాధిపత్యం వహించిన మహిళలలో ఆమె ఐదవ మగువ; ఇస్లాం ప్రపంచంలో ప్రప్రథమ పడతి. తండ్రినుంచి వారసత్వంగా సంక్రమించిన ప్రజాభిమానం, తండ్రినుంచే నేర్చుకున్న రాజనీతిజ్ఞత, విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసం, అభ్యుదయకాముకత కలిగిన యువతి బెనజీర్.

WANTED MANAGER

Our Unit is a Small Scale Industry engaged in manufacturing activity and situated in Nellore. We are on the look for an Office Manager. He should Co ordinate the factory affairs and correspond independently. Attractive remuneration and secured Job. Apply with in 10 days.

ADVT BOX NO. 411
Zamin Ryot - Nellore.

వీడియో విహార్
ఇందిరాభవన్ రోడ్, నెల్లూరు.
తెలుగు, హిందీ, ఇంగ్లీషు వీడియో కాసెట్లు
మాస్టర్ ప్రింట్లు మావద్ద బాడుగకు లభించును.
కంప్యూటరైజ్డ్ వీడియో టైటిల్స్‌తో
వీడియో కవరేజ్ మా ప్రత్యేకత.
VIDEO VIHAR
PHONE : 6327

పెంపుడుకుక్కల ప్రదర్శన 1988
4-12-88 తేది ఆదివారం

నెల్లూరు టౌన్‌హాలు ఆవరణలో పెంపుడు కుక్కల ప్రదర్శన ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు జరుగును.

ఈ ప్రదర్శనలో పాల్గొను కుక్కలను జాతులవారీగా, వయస్సులవారీగా విభజించి పరీక్షించి తగు బహుమతులు యివ్వబడును. ఈ ప్రదర్శనకు తెచ్చుకుక్కలు 4 నెలలు పైబడి వున్నవాటికి ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసివుండవలెను. ఈ టీకాలు నెల్లూరు పశువైద్యశాలలో ఉచితముగా వేసెదరు. వెంటనే మీ కుక్కలను పశువైద్యశాలకు తెచ్చి పిచ్చి రాకుండా సూదులు వేయించవలెను.

ఈ ప్రదర్శనలో విదేశీ జాతులు, మనదేశపు, మనప్రాంతపు కుక్కలను ప్రదర్శింతపబడును. ప్రదర్శనలో పాల్గొను కుక్కలకు ప్రవేశ రుసుం రూ. 10/-లు కట్టి ప్రదర్శింపవలెను. ప్రదర్శనలో పాల్గొను అన్నికుక్కలకు నెల్లూరుజిల్లా డాగ్ షో కమిటీవారి ప్రత్యేక బహుమతులు యివ్వబడును. ప్రతి కుక్కతోను ఒకరు ప్రవేశ రుసుము లేకుండా ప్రదర్శనకు రావచ్చును. ప్రదర్శనకు తెచ్చు కుక్కలను ప్రదర్శనాస్థలంలో కట్టుటకు చెయిన్లు గాని గట్టిదారములుగాని కట్టి తేవలెను. ప్రదర్శనకాలము ఉదయం 8 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు వున్నందున వారి వారి కుక్కలకు ఆహారం నీటి సదుపాయములు వారే చేసుకోవలెను.

ప్రవేశ రుసుము :
పెద్దలకు 0.50 పైసలు
పిల్లలకు ఉచితం

ప్రవేశము మరియు జడ్జిమెంటు అధికారములు డాగ్ షో కమిటీవారివే

పినాకినీ బెవరేజెస్ వారి సహకారంతో

—నెల్లూరుజిల్లా డాగ్ షో కమిటి

శ్రద్ధాంజలి

కాకుటూరు సుబ్బరామరెడ్డిగారి భార్య
మా తల్లి
సీతారామమ్మగారు
26-11-88 తేది శనివారం స్వర్గస్తురాలైనది.
వారి పెద్దకర్మ
8-12-88 తేది మైపాడులో మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులు తెలియగోరుచున్నాము.

కుమారుడు : రామసుబ్బారెడ్డి
కుమార్తె-అల్లుడు : వేమిరెడ్డి లక్ష్మీకాంతమ్మ, వెంకటరమణారెడ్డి



ఉత్తర క్రియలు

నా భార్య శ్రీమతి బత్తిని సుబ్బమ్మ
24-11-88 తేది గురువారము స్వర్గస్తురాలైనది.
పెద్దకర్మ 8-12-88 తేది గురువారము నెల్లూరు
సవాలుపేటలోని మా స్వగృహమునందు జరుగును.
కావున తెలియచేయడమైనది.

—బత్తిని రామనాథం.



శ్రీ శేది పోమంలో ముఖ్యమంత్రికి దారి తప్పినీమాంతో తిరిగిలేరు చేస్తూ తిల్లా తెలుగుదేశం కోశాధికారి పత్తి రవీంద్రబాబు, సింహపురి మొదలి పొరుపు కార్యదర్శి పాశ రమేష్‌రెడ్డి. చిత్రంలో రామారావుకుటుంబానికి కుడి, ఎడమవైపు రెడ్డివున్నారు.

ఒపీర్ కేసు

(మొదటి పేజీ కొరవ)

"ప్రేమ అనేది విశ్వవ్యాపితమైన అనుభూతి. పుడమిరు, శ్రీ ప్రేమవల్ల పరస్పరం ఆకర్షింపబడినవారు సహజం. ప్రేమ కోసం చరిత్రలో ఎన్నో యుద్ధాలు జరిగినవని చెప్పుకుంటారు. ప్రేమకు వ్యతిరేకంగా కూడా ఎన్నో యుద్ధాలు జరిగాయి. అమాంగిర్ చిత్రకథ వర్తి తన ప్రేమవిషయంగా రాజ్‌మహల్ బద్దిస్తే, ఎనిదిదవ ఎవర్డ్ తన ప్రేమించిన యువతికోసం రాజ్యాన్నే పరిత్యజించారు. ప్రేమకు వ్యతిరేకంగా కాదు. ఇది పూర్తిగా అంతఃసంబంధమైన విషయం. ఈ కేసులో ప్రేమ మిడి ది, కామ ప్రకోపించి ఇంత రాద్ధాంతానికి దారితీసింది. పారిమాజగం అంతఃప్రవృత్తితో అవసరంగా తన చర్యకు సుఖ్రమమైక ఇచ్చింది. పొంసారిక జీవితాన్ని, అతనికు ముద్దుస్తు పని పిల్లలనుకూడా కోల్పోయింది." అని వెలువరించాడు న్యాయమూర్తి.

వెంకటేశ్వరప్రసాద్ తెల్లటి మేకొండ నిన్నటిమధ్యాహ్నం నిర్దోషిగా ప్రకటించబడ్డాడు.

ఇంత కఠినమైన శిక్షవించినా పారిమాలోనూ, తక్కిన కక్షిదారులోనూ ఎటువంటి స్పందన కన్పించలేదు. ఉదయం 10 గంటలనుంచి వాదోపవాదాలు వేసి సాగుతూనే, బోజనవిరామం కూడా కాంక్షించలేదు. శిక్ష ఖరారు చేసేముందు న్యాయమూర్తి వారిని అతడు ఏదైనా చెప్పుకోవలసిందిగా అడిగినా ఎవరూ చెప్పుకోలేదు. న్యాయవాది శ్రీ రంగనాథం తనముద్దాయి (వరప్రసాద్) నిరపరాధిని, చిన్నవయస్కుడని, సానుభూతి చూపమని కోరాడ

శివారెడ్డి పద్యాలు

శివారెడ్డి ఫిర్యాదు

పత్తిమందు త్రాగి వచ్చి పొమ్మంటె
మామనుంచి, అంతగాని వదల
పట్టితెచ్చి బెత్తలుల్లో పడవేస్తె
అడ్డగాని దారి బొద బాట!

కదిలలేవు దాని కమ్మగ తినమువేడు,
చదువులేదు పదవు పదవులేదు,
రామమూర్తిగారు! ఏదైన యీ వాడు
కవికి నాకు యింకొక కలిసిన!

ఎన్. టి. రామారావు

వద్దకోవ నీకు పర్గొన్న భద్రమ్ము
పూలప్రతిపెట్టి పూజసేయ
వచ్చు ప్రాంతు, రింతా పాంగేది ఏముంది
వంచిమూదు! నిజము నాకుతెలుసు!

వాలు దువ్వితావ కాంగ్రెసు పార్టీపై,
రాష్ట్ర దువ్వితావ రాజీవయుపైయి
అనుభవించుతావు ఆ పాపఫలితాన్ని
ముందుముందు ఆంధ్ర ముఖ్యమంత్రి!

కవలకదం వాంగి మడిగట్టి కూర్చుంటె,
రాజీవగంతుకుడ రవ్వుకుంటె
ఇండియాకు మోక్షమెప్పుడింటివర్పేరి
ఎండిపాన నుకొక జానినుదవు!

సినిమాలో బొయ్యేరి ఆరోజుల్లో
అగ్గొట్టివావు కోట్లుకోట్లు,
పేదసాదకింత పెట్టింది ఏనాదు
లేదు, కొంపమునిగిపోదు దింతా!

నీదలు మోసేదాన్లో
ముందుపడవిసివు, పచ్చిమోసం ప్రకటి!
ఎందుకు యీ మంత్రిత్వము
పెండలాట్టె యిల్లజేదు పెట్టి రిజైను!

ఇండియా ప్రధానివైతె, కవి యీదు
ముఖ్యమంత్రివైతె, ముందుమోసి
పోర్ది యీ స్వరాజ్యంపోర్ది,
యీ సామ్రాజ్యం
ముందుమోసిపోర్ది మూర్తివాల్లో!

ఎప్పవాప్ప తారకమ్మల వెనుకెళ
మంచిపెళ్ల తమకు మనవికళ,
అందరొకటి యిూదీకండుల్లో పోరపాటు
ఏమిలేదు, యిూత్తా ఏమిగాదు!

సోమిరెడ్డి-శీనయ్య

శ్రీనివాసులరెడ్డి రీబ్బిలెందారాదు
పదవుగదిగినారు పదిమందిలో
శీకమినిస్ట్రుగార్ని, చేతిదెయ్యంది
అయ్యదేమిలేదు అదిపోస్తె!

సోమిరెడ్డిగార్కు ఏమార్గా ఎట్లార్గా
సెప్పరాదు సెప్తెతప్పుగాదు
వాతుదేనికంటి వట్టెత్తినరికాశ
ప్రాయమెట్టినాక పారిడిక్కు!

జనార్దనరెడ్డి

నీవు రేపొమాపొ నెల్లూరు పర్యాట
రిసకెళ్ళి నీకు తిన్నబెదర,
అన్నియున్నికాదు అరరప్పు టీయిస్తు
సత్కరిస్త ఖాదీ శాల్పుదెస్తె!

సుందరరాంరెడ్డి

సుందరరామా! ఏమని
అందుర నీ త్యాగనిరతి యౌదార్యము, నీ
బందుప, మిత్రుప యీ కవి
కెందుకు శ్రీ ఇట్ల దింతా ఏమౌంతుందీ!

ఫాతిమ

ఎప్పుడొచేసిన పాపము
ఇప్పుడనుభవానికొసది, యీ కాలంలో
అప్పుడిరప్పుదె, పాతిమ!
తప్పిపోయె నీకు మరణదండనదెట్లో?

తప్పుజెయనివాప తంటాలుపదనోరు
రాటుమాట, ఎవరొ నూదికొకపు
మగనిగొంతుదిసికి మటుమాయమొనరించు
దిక్కుమాల్న అదదెక్కడుంది?

నెల్లూరుజిల్లా సహకార పాల ఉత్పత్తి దారుల సంస్థ లి.

నోటిఫికేషన్

నెం. 8409/బి/జియమ్/88 — తేది 28-11-88

ఇందుమూలముగా యావన్మందికి మోటారు రీవైండింగ్ దారులకు తెలియజేయునదేమనగా నెల్లూరుజిల్లా సహకార పాల ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధీనములో వున్నటువంటి సంస్థలలో ½ HP నుండి 10 HP వరకుగల మోటార్లు మరియు ఫ్యాన్లు కాలిపోయినప్పుడు రీవైండింగ్ చేయుటకు సీలువేయబడిన కొటేషన్లు కోరబడుచున్నవి. మోటార్లు నెల్లూరు డైరీ మరియు శీతల కేంద్రములయిన కావలి, వెంకటగిరులలో కలవు. కొటేషన్లలో పాల్గొనువారు క్రింద తెలిపిన నియమములు పాటింపవలెను.

1) కొటేషన్లతోపాటు ధరావత్తు క్రింద రు. 1000/-లు (అక్షరములా ఒకవేయి రూపాయలు) డిమాండ్ డ్రాఫ్టు/పే ఆర్డరు రూపేణా జనరల్ మేనేజరు యన్.డి.సి.యం.పి.యు.లి. నెల్లూరు వారి పేర పొంది జతపరచవలెను. అట్లుజతపరచని కొటేషన్లు అంగీకరింపబడవు.
2) పై తెలిపిన పని ఒక సం॥ కాలము వరకు వుండును.
3) కొటేషన్లలో పాల్గొనువారు తమ రేట్లను ఈ క్రింద తెలిపిన విధముగా తెలియపరచవలెను.
   1) రీవైండింగ్ చార్జీ
   2) రిపేర్ చార్జీ
   3) పాతవైరు తీసుకొనుటకు రేటు రేటు
   4) బేరింగులు వేయుట
   5) ఇతరములు
4) కొటేషన్లు 7-12-88 తేది మధ్యాహ్నం 2 గం॥ వరకు తీసుకొనబడి అదేరోజు సాయంకాలము 4 గం॥లకు కొటేషన్దారుల సమక్షమున జనరల్ మేనేజరుగారి కార్యాలయము నందు తెరువబడును.
5) కొటేషన్లను ఆపివేయుటకుగాని, తిరస్కరించుటకుగాని ఎట్టి నోటీసు లేకుండగానే ఈ క్రింది సం॥ దారునికి పూర్తి హక్కులుగలవు.

-జనరల్ మేనేజరు

Nellore District Co-op. Milk Producers Union Ltd

అధికారదర్పం

(1వ పేజీ కొరవ)

చేసిన అంజనిగుడిరి తెలుసు. అయినా ఆ నీటిని అడుగుతుంటా లేదా అన్న విషయము తేల్చిచెప్పలేదు. అసలు అంత దూరంవచ్చి ద్యాంను చూడకుండానే వెళ్ళిపోయేంత నిర్లక్ష్యంగా ప్రవర్తించినవ్యక్తి జనాన్ని పట్టించుకుంటాడని భావించడం పొరపాటేకదా!

జనం విషయంలో మాత్రం తనకింకా ఆకర్షణశక్తి తగ్గలేదని రుజువు చేసుకున్నారు ఎన్టీఆర్. ఆనం రామనారాయణరెడ్డి ట్రాక్టర్లు, బస్సులలో పెద్దఎత్తున జనాన్ని తోలించి వాస్తవమే అయినా, స్వచ్ఛందంగా వచ్చినవారి సంఖ్యకూడా తక్కువలేదు.

తర్వాత సంగం మధ్యాహ్నం 12.45కి రెగ్యులేటర్ త్రిప్పి కావలి కాల్వకు నీళ్ళు వదిలారు. ఏనాటినుంచి నీళ్ళుపారుతున్న కాల్వలో ఇప్పుడు కొత్తగా నీళ్ళు వదలడానికి హెలికాప్టర్లోవచ్చినముఖ్యమంత్రిని చూసి జనం నవ్వుకున్నారు. పైగా కావలి కాల్వ త్రవ్వకంలో గత ప్రభుత్వం ఎంతో అలక్ష్యంవహించిందని, తమ ప్రభుత్వం దీన్ని మంజూరుచేసి పూర్తిచేసిందని గొప్పలు చెప్పుకున్నారాయన. తోపోర్పు తదితర ఆరోపణలు షరా మామూలే!

తన పర్యటన సందర్భంగా జిల్లానాయకులను రెండుగా విడదీసి రెండుదగ్గర్లే వుండమని ముఖ్యమంత్రి ఆదేశించాడట. అందువల్ల రామనారాయణరెడ్డి, జి.ప. ఛైర్మెన్ సోమశిలలో, రమేష్‌రెడ్డి, బెజవాడ పాపిరెడ్డి సంగంలో ముఖ్యమంత్రిని స్వాగతించారు. ముఖ్యమంత్రి మర్చిపోయిన ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డిని సోమశిలకు, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిని సంగంకు రేటాయించాడట నారసింహారెడ్డిగారు.

సోమశిలలో రామనారాయణరెడ్డి ముఖ్యమంత్రికి అత్యంత ఖరీదైన పట్టు శాలువా సమర్పించాడు. వేదికమీద ఇంకొక ఎర్రటి కాశ్మీరు శాలువ కూడా ఇచ్చారు కాని, ఎన్టీఆర్ దానిని బెజవాడ గోపాలరెడ్డిగారికి సమర్పించాడు. సంగంలో పత్తి రవీంద్రనాథు ఏనుగుతొండమంత పూలమాల వేసి ఫోటో తీయించుకున్నాడు. ★

సింహపురి

(4వ పేజీ కొరవ)

ఆయన ప్రసంగం షరా మామూలే. ఎన్టీ రామారావు పైన, ఆనం కుటుంబీకుల పైనా నిప్పులు కక్కాడు. జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మెన్ ఎన్టీఆర్ అల్లుడికి డబ్బిచ్చి టిక్కెట్టు కొనుకున్నాడని; ఉపాధ్యక్షురాలు సుందర నాగేశ్వరి కోసంకూడా డబ్బుచెల్లించనిదే టిక్కెట్ రాలేదని తెలుగుదేశమంతా అవినీతిమయమని తిట్టాడు. ఆయన ప్రసంగం పూర్తయ్యేటప్పటికి రాత్రి 8.30 అయింది. అ సమయంలోకూడా జనం ఓపికగా నిలబడ్డారంటే చెప్పుకోదగిన విషయమే!

నెల్లూరు అథెలెటిక్స్ క్రీడలు ప్రారంభం

నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్సులో 27 తేది రాష్ట్ర గ్రామీణ అథెలెటిక్స్ క్రీడలు ప్రారంభమైనాయి. ఈ పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి దాదాపు 600 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి. సత్యనారాయణరావు నిర్వహణలో ఈ క్రీడోత్సవాలు జరుగుతున్నాయి.

సంస్కృత కళాశాల సన్మానం

నెల్లూరు శ్రీ వేదసంస్కృత కళాశాలలో 19 తేది శ్రీమదుభయభాషా సేవా సమితి ఆధ్వర్యంలో సాహిత్య సభ జరిగింది. సభకు తెలుగులెక్చరర్ శ్రీ ఉప్పల సుబ్రహ్మణ్యం అధ్యక్షించారు. శ్రీ దిక్కిరాల శ్రీనివాసులు 'ప్రాచీన కవిత - ఆధునిక కవిత' అనే అంశంపై ప్రసంగించారు. "శక్తి-సౌరభాలు" అనే గేయకావ్యాన్ని రాసినందుకు వి. ఆర్. కాలేజి తెలుగు లెక్చరర్ శ్రీ సురభి నరసింహం ను కాలేజి విద్యార్థి యూనియన్ తరఫున కళాశాల ప్రిన్సిపాల్ దుశ్శాలువకప్పి సత్కరించారు. శ్రీ యన్. వి. రమణయ్య వందనాలు చెల్లించారు.

వి. ఆర్. కాలేజి లెక్చరర్ల గోడు

నెల్లూరు వి. ఆర్. కాలేజిలో లెక్చరర్లకు సరియైన వసతులులేవట. ముఖ్యంగా మహిళాలెక్చరర్లకు లెట్రిన్స్ లేనందువల్ల పలుయిబ్బందులు పడుతున్నారట. ఈ లెక్చరర్లు కూర్చునేందుకు కూడా కుర్చీలు లేవట. కనీసం మంచినీటి సౌకర్యంకూడా వుండటంలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ఒక వి. ఆర్. కాలేజి లెక్చరర్. మేనేజ్‌మెంటు కళ్ళుతెరచి పరిస్థితి చక్కదిద్దాలి.

సింహపురి వాణిజ్య మండలి

ఇటీవలె సింహపురి వాణిజ్య మండలి సర్వసభ్య సమావేశం జరిగింది. అధ్యక్షునుగా శ్రీ కవుర్లపూడి తిరుమలరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కంటెర్ల సుబ్రహ్మణ్యం గుప్తా, శ్రీ బచ్చు బ్రహ్మయ్య, కార్యదర్శులుగా శ్రీ దాసా లక్ష్మీనారాయణ, శ్రీ అమరా సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ తిరివని వెంకటరత్నం ఎంపికైనారు.

కార్యవర్గ సమావేశం

నెల్లూరు జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం కార్యవర్గ సమావేశం 28 తేది ఇందిరా కాంగ్రెస్ భవనంలో జరిగింది. సభను శ్రీ కె. యల్. నారాయణరావు అధ్యక్షించారు. ఈ సభలో స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ పుత్తేటి సుబ్రహ్మణ్యాచార్యులు, శ్రీ కోరాబత్తిన చిన్నయ్యల మరణానికి సంతాపాన్ని ప్రకటిస్తూ, పి. సి. సి. అధ్యక్షులుగా శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి నియమితులైనందుకు హర్షాన్ని వ్యక్తంచేశారు. ఇండ్లస్థలాల్ని గురించి సభ్యులకుతెలిపి చర్చలుజరిపారు. ★

పినాకినీతీరం

(2వ పేజీ కొరవ)

గును పాటివంటి అభిమానులతో విశ్రాంతిగా తోయి హాయిగా చూడవచ్చి వుండవచ్చుగదా?

సోమశిల ప్రాజెక్టును జాతికి అంకితం చేయడానికి, ఆ వేదికమీదనే గోపాలరెడ్డి గారిని సన్మానించడానికి సమయ సందర్భాలేమిటి? ముందే ఏర్పాటైన కార్యక్రమమైతే ఆహ్వానపత్రికలలో వుండివుండాలగదా? లేదే! శాల్వ సన్మానంకూడా ముందు అనుకున్నదికాదు, గోపాలరెడ్డిగారి కోసం తెప్పించిందీకాదు. తనకు ఒక తెలుగుదేశసభ్యుడు వేసిన రెండు శాల్వలలో ఖరీదైనదానిని స్వంతం చేసుకొని, రెండవ దానితోగోపాలరెడ్డిగారినిసన్మానించి గొప్ప అనిపించుకున్నాడు రామారావు. అసంగతి గోపాలరెడ్డిగారికేమి తెలుసు? రామారావు గాడుతనసహజధోరణిలో కాంగ్రెసునోటి కొచ్చినట్లు తిట్టాడు. నలభై రెండేళ్లదేశాన్ని కాంగ్రెస్‌వాళ్ళు 'లూటీ' (దోపిడి) చేశారు అని నిందించాడు. అదేవిధంగా కాంగ్రెస్‌ను కాంగ్రెస్ వాదులను దుమ్మెత్తిపోశాడు. గోపాలరెడ్డిగారిని వేదికమీద ఆసీనులను చేసి, కాంగ్రెస్‌ను కాంగ్రెస్‌వాదులనుఅంత నీచంగా తిట్టావంటే, గోపాలరెడ్డిగారిని దూషించినట్లుకాదా? రామారావుగాడు అంత నిర్లక్ష్యంగా మాట్లాడినతర్వాత గోపాలరెడ్డిగారు అవేదికమీద ఎట్లా కూర్చోగలిగాడు? ఆయనచేత శాల్వ సన్మానం ఎట్లాచేయించుకోగలిగాడు? ముఖ్యమంత్రికి సోమశిల నూపవింటెడింగు ఇంజనీరు గారిచ్చిన ఖరీదైన మెమెంటోను ఎట్లా అందజేయగలిగాడు? ఆ వాతావరణాన్ని ఎట్లా సహించగలిగాడు?

అంతటితో పోలేదు-నాటిదొర రూపకల్పనజేసిన సోమశిలను రామారావుగాడు పరిపూర్తి చేయగలిగాడని ఆయన్ను అభినందించారట గోపాలరెడ్డిగారు. సోమశిలకు కాంగ్రెస్‌చేసిందిఅల్పం; దాన్ని పూర్తిచేసిన ఘనత తెలుగుదేశంప్రభుత్వానిదని రామారావుగాడు పలనింద స్తోత్రక్షర్ష చేశాడు. గోపాలరెడ్డివంటి కాంగ్రెస్ పెద్దచేత సోమశిలను పూర్తిచేసిన కీర్తి రామారావుదేనని సంకల్పించుకోగలిగాడంటే, కాంగ్రెస్‌వారిచేత కాంగ్రెస్‌వారి నమ్ము పొడిపించడంతో సమానంకాదా?

సోమశిలకోసం ఎందరు ఎన్ని సంవత్సరాలపాటు తపస్సుచేయలేదు? కృష్ణ పెన్న ప్రాజెక్టుపోయినా - తర్వాత సోమశిల ప్రాముఖ్యాన్ని గుర్తించి దానిని అవశ్య కతను నొక్కిచెప్పినవారు కె.ఎల్. రావు. కీర్తిశేషులు బెజవాడ రామచంద్రారెడ్డి, వంగల్లు కోదండరామరెడ్డి, ఎ. సి., జి.సి. కొండయ్య వంటి జిల్లాముఖ్యులెందరో దానికోసం ఆందోళనచేశారు. ఆంధ్ర గవర్నరు త్రివేది, కేంద్ర ఇర్రిగేషన్‌మంత్రి హాథీవంటి పెద్దలు ఎందరువచ్చి సోమశిలను చూడిపోలేదు? సోమశిల, గండిపాళెంలకు శంకుస్థాపనచేసి, వెంటనే నిధులుమంజూరు చేసి,పనులుప్రారంభించిందికాంగ్రెస్‌ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు;కావలి, కనుపూరు కాల్వలకు పునాదిరాయి వడింది కాంగ్రెస్ ముఖ్యమంత్రి స్వర్గీయ సంజీవయ్య చేతులమీదుగానే. 1988 వరకు ఆ ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది, అంతవరకు పని జరిపించింది కాంగ్రెసు ప్రభుత్వాలే. ఈ కృషిఅంతా బూడిదలోపోసిన పన్నీరై, రెండేళ్ళనాడే అనుభవానికొచ్చిన సోమశిలకు రెండవసారి ముఖ్యమంత్రిచేత ప్రారంభోత్సవం గావించబడటమే పొగడ్తలకు పాత్రంగావడం, అది గోపాలరెడ్డిగారివంటి కాంగ్రెస్ కురువృద్ధుని సమక్షంలో జరగడం, కాంగ్రెస్ దురదృష్టమనుకోవాలి-అంతే!

NSR

సందోహం

ముహూర్తములు

3 తేది దశమి శనివారం ఉదయం 10.50 గంటలకు మకరలగ్నమున వ్యాపార, వివాహ, గృహారంభములందు.

4 తేది ఏకాదశి ఆదివారం ఉదయం 10.41 గంటలకు మకరలగ్నము వ్యాపార వివాహములకు సుముహూర్తములు.

డిసెంబర్ (కార్తీకమానం)

తిథులు

3 శని దశమి రా. 6.05 గం. వ.
4 ఆది ఏకాదశి రా. పూర్తిగ
5 సోమ ఏకాదశి ఉ. 7.04 గం. వ.
6 మంగళ ద్వాదశి ఉ. 8.47 గం. వ.
7 బుధ త్రయోదశి ఉ. 9.58 గం. వ.
8 గురు చతుర్దశి ఉ. 10.37 గం. వ.
9 శుక్ర అమావాస్య 10.46 గం. వ.

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

మలయాళ చిత్రం తెలుగు డబ్బింగ్ హక్కులు 12లక్షలిచ్చి కొన్నారు!

తెలుగు నిర్మాతలకు కథల కరువు. ఒకవేళ కథ దొరికినా దానికి అనుగుణంగా స్క్రిప్ట్ స్క్రీన్‌ప్లే మాటలు రాయించే ఓపిక, శ్రద్ధ, వ్యవధి లేవు. తమిళంలోగాని, కన్నడంలోగాని, మలయాళంలోగాని స్క్రిప్ట్ మీద కొన్ని నెలలపాటు ముందే కృషి చేస్తారు. సాంకేతికంగానూ ఎంతో వైవిధ్యం చూపిస్తారు. అందువల్లే కొమ్ములు తిరిగిన హీరోల చిత్రాలకు పోటీగా విడుదలైన డబ్బింగ్ చిత్రాలు వసూళ్లలో స్ట్రెయిట్ చిత్రాలను మించిపోతున్నాయి. కమర్షియల్ ఫార్ములాతో తీసే తెలుగు స్ట్రెయిట్ చిత్రాలలో కథ, పాత్ర, స్వభావాలు, పాటల స్థానాల చిత్రీకరణ ఒకేతీరుగ

ఏమిటీ దౌర్భాగ్యం?

వుండి, మన ప్రేక్షకులను బోర్ కొట్టించేలాయి గనుక వెరైటీగా ఉంటుందని డబ్బింగ్ చిత్రాలు చూడడానికి ఎగబడుతున్నారు ప్రజలు. అందుకే ఇతరభాషల చిత్రాలవారు డబ్బింగ్ హక్కులను మనవాళ్ళకు అధిక రేట్లకు అమ్ముతున్నారు. మనవాళ్ళుకూడా పోటీలుపడి కొంటున్నారు. ఇటీవల ఒక మలయాళం చిత్రం డబ్బింగ్ హక్కులను 12 లక్షలకు కొన్నాడు ఓ నిర్మాత! ఇంత దౌర్భాగ్యస్థితిలోవుంది ప్రస్తుతం తెలుగు చిత్రపరిశ్రమ. అంత డబ్బు తగలేసి ఆదరాబాదరాగా డబ్బింగ్ చుట్టేసి రాష్ట్రంమీదికి వదలడానికి బదులు నింపాదిగా ఒక చక్కని తెలుగు రచనను వెండితెరమీద ఎందుకు మలచకూడదు? హడావిడిగా డబ్బు సంపాదించాలని తాపత్రయపడే నిర్మాతలందరూ నిజంగా డబ్బు చేసుకుంటున్నారా? ఈ ఉబలాటంలో తారలు, సాంకేతిక నిపుణులు తప్ప ఎవరు బాగుపడుతున్నారు? నిర్మాతలకు ఎప్పుడు కనువిప్పు కలుగుతుంది? ఎప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమ బాగుపడుతుంది?

కోర్టుకేసు

తమిళనాడులోగాని, కర్నాటకలోగాని, కేరళలోగాని ఏ జాతివయినా, కులాన్ని గాని కించపరిచేరీతిలో సన్నివేశాలున్న ఏ చిత్రం ప్రదర్శింపబడినా ఆయా కులాలవారు వెంటనే ఆ చిత్రంమీద కేసు వేసి దర్శక నిర్మాతలను, పంపిణీదారులను, ప్రదర్శనశాలాధిపతులను కోర్టుకు ఈడుస్తారు.

ఈ విషయంలో మనవాళ్లు కాస్త వెనుకబడ్డారనే అనుకుంటూవచ్చారు నిర్మాతలు. ఐతే ఇటీవలే విడుదలైన "నేనూమీవాడినే" చిత్రంలోని కొన్ని సంభాషణలు, సన్నివేశాలు బ్రాహ్మణులను అగౌరవపరిచేవిగా ఉన్నాయని, గనుక ఆ చిత్ర ప్రదర్శనను ఆపివేయాలనికోరుతూ గుంటూరు వాస్తవ్యులు చర్లపల్లి వెంకటహనుమంతరావు, డాక్టర్ దాడిమళ్ళ కృష్ణకుమార్, శ్రీపతి పండితారాధ్యుల నరసింహమూర్తి నవంబర్ 11 న గుంటూరు కోర్టులో పిటీషను దాఖలు చేశారు. ఈ చిత్ర దర్శకుడు కె. భాగ్యరాజ్, నిర్మాత అయిన ఆయన భార్య శ్రీమతి పూర్ణిమా భాగ్యరాజ్‌తోపాటు పంపిణీదారులు, థియేటర్ యజమానులు ప్రతివాదులుగా పిటీషన్లో పేర్కొనబడింది.

అసలీ తమిళ చిత్రం విడుదలైనవెంటనే తమిళనాడులోని బ్రాహ్మణ సంఘం వారు తమ తీవ్ర నిరసనను తెలియబరచి, సెన్సార్‌లో కొన్ని భాగాలను తీయించగలిగారు. కాని, తెలుగువారు ఇలాంటిది పట్టించుకోరని తమిళంలో తొలగించిన ఆ భాగాలను తెలుగు డబ్బింగ్‌లో అలా ఉంచేశారు. ఇప్పటికైనా మనవాళ్ళు మేలుకొనడం ముదావహం.

కామేశ్వరరావు దర్శకత్వంలో "శ్రీ అయ్యప్ప పూజాఫలం"

పౌరాణిక చిత్ర బ్రహ్మ కమలాకర కామేశ్వరరావుకి చాలాకాలానికి ఒకచిత్రం వచ్చింది. అది శ్రీ జగదాంబ ఆర్ట్స్ నిర్మించే "శ్రీ అయ్యప్ప పూజాఫలం" అయ్యప్ప భక్తులను విపరీతంగా ఆకర్షించే రీతిలో ఈ చిత్రాన్ని నిర్మించడానికి కె. శారద, బోడం అంజనేయులు సన్నాహాలు చేస్తున్నారు. ★



"రాజకీయ చదరంగం" లో అక్కినేని నాగేశ్వరరావు

అక్కినేని, కృష్ణ రాజకీయ చదరంగం!

పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కృష్ణ సమర్పించే పద్మాలయ స్టూడియోస్‌వారి "రాజకీయ చదరంగం" చిత్రంలో అక్కినేని, కృష్ణ, సుజాత, నాగభూషణం, ప్రభాకరరెడ్డి, శరత్‌బాబు, గుమ్మడి, బాలయ్య, కోట శ్రీనివాసరావు, ఈశ్వరరావు, బ్రహ్మానందం, చలసాని కృష్ణారావు, రామ్మోహన్, త్యాగరాజు, సుమిత్ర, గెస్టుగా జమున నటిస్తున్నారు. నిర్వహణ: జి. ఆదిశేషగిరిరావు. నిర్మాత: జి. హనుమంతరావు. అయిదు సంవత్సరాల తర్వాత నాగభూషణం ఈచిత్రంలో నటించడం ఓ విశేషం.

భానుమతి చలనచిత్ర స్వర్ణోత్సవం

డాక్టర్ భానుమతీ రామకృష్ణ చలనచిత్ర రంగంలో ప్రవేశించి 50 సంవత్సరాలైంది. ఈ సందర్భంగా ఈమె నటించిన "అత్త మెచ్చిన అల్లుడు" చిత్రం డిసెంబర్ 28 న విడుదలకాబోతోంది. ఇందులో ఈమెతోపాటు కృష్ణ, జయప్రద, సత్యనారాయణ, బుర్రకథకురాలుగా విజయనిర్మల నటించారు. దర్శకత్వం : కోడి రామకృష్ణ. ★

భారతాన్ని చూసి భయమా?

మన సినిమారంగ ప్రముఖులు ఒక్క విషయాన్ని మాత్రం సాధించగలిగారు. అది దూరదర్శన్‌లో 'మహాభారతం' ప్రసారసమయాన్ని మార్పించడం. 'మహాభారతం' వల్ల ఉదయపు ఆటలకు జనం బొత్తిగా రావడంలేదట. అందుకని ప్రసార సమయాన్ని మార్చాలంటూ ఢిల్లీకి టెలిగ్రాములు, టెలెక్స్ మెసేజ్‌లు, అనేకవిజ్ఞాపనలు పంపారు. 'మహాభారతం'లా ప్రజలను ఆకట్టుకునే చిత్రాలను మనవాళ్ళు తీయగలిగితే, మన చిత్రాలకు 'మహాభారతం' పోటీకాగలదా? పౌరాణికచిత్రాలు తీయడంలో మనవారి తర్వాతే ఎవరైనా అనే అభిప్రాయం అందరికీ వుంది. పౌరాణికం కాకపోతే చక్కని సాంఘికచిత్రాలు తీసి ప్రేక్షకులను ఆకట్టుకోవచ్చుగదా? అంతేగాని, ఒకేమూసలో తయారుచేసి పట్టున్న అర్థంపర్థంలేని సినిమాలుతీసి, జనం బొత్తిగా రావడంలేదని గోలపెట్టడమెందుకు? ఇది మన అసమర్థతను చాటుకోడా? 'మహాభారతం' ప్రసారసమయాన్ని మార్పినంతమాత్రాన థియేటర్లకు జనం వస్తారా? అడతేనమ్మ మద్దెలవాడిమీదపడి ఏడ్చినట్లుంది. ఎంత సిగ్గుచేటు?

ఉపపాత్రధారుల ఇక్కట్లు

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీలకు ఆశపడి చాలామంది నిర్మాతలు మన రాష్ట్రంలో పలుచోట్ల ఔట్ డోర్‌లోనే చిత్రాలను షూట్ చేయడంవల్ల ఎంతోకాలంగా చిత్రపరిశ్రమను నమ్ముకొని మద్రాసులో స్థిరపడిపోయిన చిన్నచిన్న ఆర్టిస్టుల పరిస్థితి ఎంతో కోచనీయంగా వుంది. విశాఖపట్నం, రాజమండ్రిలాంటి చోట్ల ఇతర వుద్యోగాలు చేసుకుంటున్న స్థానిక కళాకారులే చిన్నచిన్న పాత్రలు ధరించేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరాలలో బాగా ప్రాక్టీసువున్న డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లుసైతం సినిమామోజుతో చిన్నచిన్న వేషాలువేసేస్తున్నారు. ఇలాంటివారికి డబ్బిచ్చినా- ఇవ్వకపోయినా ఫరవాలేదు. ఏదో కాస్సేపు తెరమీద కనబడే

మద్రాసు సినిమా వార్తలు

లాంటి చిన్న వేషమిస్తేచాలు. ఇది మద్రాసులోని పేద కళాకారుల కడుపులు కొట్టినట్లయింది. మద్రాసులో వీళ్ళకు పనుగడ కష్టంగా వుంది. ఏ హైదరాబాదుకో సినిమాలవాళ్ళను నమ్మి వెళ్ళలేరు. వీళ్ళ పరిస్థితి దినదినగండంగా వుంది. కొందరు ఇంట్లోవున్న వస్తువులను అమ్ముకుని బ్రతుకుతున్నారు. వీళ్ళ కష్టాలను పట్టించుకునే నాధుడేలేడు. పేరుకొక ఆర్టిస్ట్ అసోసియేషను వుండేగాని, దాని కార్యాలయం ఎప్పుడూ మూసేవుంటుంది.

ఎవరికి లాభం?

హైదరాబాద్‌లో ఎన్నో ఫిలిమ్ ఇన్‌స్టి

—తరువాయి 11వ పేజీలో



గొప్ప తగ్గింపు ధరలతో

A ... PRODUCT
NELCO
BLUE DIAMOND

o 3 Years guarantee on picture tube
o 3 Speaker system with 5 watt acoustic out put.
o Full screen zoom & remote facility with flashing Indicator.

దీన్ని మించినది మీరుకొనాలన్నా దొరకదు.

అధీకృత డీలరు:

వినా ఎలక్ట్రానిక్స్

(అశోక హోటల్ ఎదుట) ట్రంకురోడ్డు-నెల్లూరు.

ALLWYN
REFRIGERATORS
are available at a very
SPECIAL DISCOUNT



AUTHORISED DEALER
BABU ELECTRONICS
TRUNK ROAD NELLORE PHONE: 4212

భక్తసౌరభం

(4వ పేజీ తరువాయి)

కల్పనాలను, భావనాపటిమ పిరి కవితలో చోటు చేసుకుంది. సుందర పదజాలాలతో తెలుగుతనాన్ని తమ కవితలో పింగారించి అలంకారాలను అలంకరించారు. వీరి కవితలో భక్తిబొమ్మలు "అమ్మలు" "గురువులు". అవతారాలు భగవద్విలాసాలు. వీరి భక్తి సౌరభం అద్వైత మకరందం ఆస్వాదమధురం. వీరి "సుందరమందిరం" "వెలుగుబాట" "భక్తిప్రహాసాలు" "మధులాలస" "తెల్లు తల్లి" ఖండికలలో కవియొక్క విశిష్టమయిన భావావేశం లయాన్వితమై ఒప్పుతున్నది.

ఇవి రాగప్రవంతియై నియమగతితో పదిర పొంగిస్తూ సంగీతంతో వియ్యమందింది. ఇది కవితలో ఏర్పడిన సహజాలం. వీరి ఖండికలు కొన్ని పరిశీలిద్దాం. నీరాజనమనే ఖండికలో తమవులతల్లిని, భావసుమాలను, భాగ్యపలా లను అర్పిస్తూ వాఙ్మయపురము వర్ణించిన కవులను ఋషులను మునులను ఆమె పుత్రులుగా చిత్రించి వాఙ్మయ సర్వస్వానికి వాడిమేరాడగా, కాదారిగా రూపు దిద్దారు. ఈ క్రింది గేయము చూతము:

"కృతులు వ్రాసిన కవులు సుతులు చేసిన బుధులు
క్రతులు నేర్పిన మునులు నీదు పుత్రులు తల్లి"

గురుపూజా సందర్భమున గురుచరితమనే ఖండికలో గురువును త్రిమూర్త్యాత్మస్వరూపునిగా చిత్రిస్తూ శంకరులనాదిని, బుద్ధుని, వివేకానందుని అవర్ణంగాగాని గురువు మెలగాలని కోరుతూ అజ్ఞానతిమిరాన్ని విజ్ఞానకిరణాలతో వెల్లివిరియించి విద్యార్థి లోకానికి అనురాగంతో, ఆదరంతో విద్యావివేకాదులు ప్రసాదించు దివ్య చరిత్ర గంభాదు గురువన్నాడు. సమర్పణ అనే ఖండికలో అంతరార్థ వర్ణించిన దైవాన్ని, అన్నమిచ్చిన తల్లి దండ్రులను, విజ్ఞానాన్ని ప్రసాదించిన గురుదేవులను, లోకానికి కావ్యవాలు అందించిన కాళిదాసాది కవులను, లోకానికి సంగీతసుధనందించిన త్యాగయ్య అన్న మయ్యలను, ఎవరి సౌరభంలో అర్పించారు. "మాతృవందనం", "అమ్మ" ఖండికలలో అమ్మను అపరంజి బొమ్మగా తీర్చి మాతృఋణం తీర్చుకున్నారు.

"సర్వేశువిహాసాలు" అనే ఖండికలో విరులహాసాలు భగవంతునిదివ్యలాసాలుగా చిత్రించి సృష్టిహాసాం అంతరార్థమే భక్తి అన్నారు.

"ఆ విరుల హాసములె
ఆ గిరుల కందాలు
సౌందర్య దీధితులె
సర్వేశువిహాసాలు"

"తెల్లుతల్లి" ఖండికలో తెలుగు పలుకుల వెలుగులను, తెనుగుకవిత మధువును వర్ణిస్తూ పిరులను విందు మనసుకు పొందు కల్గజేయు ప్రాత క్రొత్త కవుల స్మరించి ధన్యులయ్యారు. ఈ గేయాన్ని తిలకించండి.

ప్రజ్ఞా విగ అ వేమన
ప్రజ్ఞమీరగ అ పోతన
తెల్లుతల్లి ప్రియసుతులై
దివ్యకవితలల్లినారు.

"మనయింటి గృహలక్ష్మి" లో నందినిగా, కపిలగా, సురభిగా గోవు గావించిన మహిమలను పాఠకులకు తెల్పుతూ సకల సౌభాగ్యాలకు గోపూజ అవసరమన్నారు.

"నామహిమ" ఖండికలో దేవుడొక్కడైనా భక్తుని భావనాపటిమ ననుసరించి బహురూపాలలో అవతరిస్తారనే భావాన్ని స్ఫురింపజేసి, రూపాసక్తి, నామగుణ వర్ణనాసక్తిని ప్రకటించారు. సురభివారి గళం ఎంత మధురమో వారి కలం అంత లైతన్యం. తాము ఆఘ్రాణించిన భక్తి కవితాసౌరభాలను విశ్వలోకానికి అందజేసి ధన్యులయ్యారు. ★

కావలెనా!

కాంట్రాక్టు బెండు పనులు చేయించుటకు మంచి నమ్మకస్తుడైన వ్యక్తి ఎవరికైనా కావలసివుంటే వెంటనే తెలియజేయండి

పి. పట్టాభిరామరెడ్డి
సాయిబాబామందిరంవీధి, కోవూరుతాలూకా
నెల్లూరుజిల్లా

అమ్మబడును

నెల్లూరు, పొదలకూరురోడ్డు, పొగాకు గోడౌన్సుకు పడమర ప్రక్క 72 అంకణములు, హెరాల్డ్ కారు, లిస్టర్ ఇంజను, 5 HP పిస్టను పంపు అమ్మబడును.
అరు ఎకరాలు మెట్ట అన్ని వసరులతో లీజుకు ఇవ్వబడును.

ఏ. ఎన్. రెడ్డి
4/24 పోస్టల్‌కాలనీ-నెల్లూరు.

ఇల్లు బాడుగకు

నెల్లూరు టవున్, జేమ్సు గార్డెన్ మెయిన్‌రోడ్. వ్యాపారం లేక విద్యాసంస్థలకు అనుకూలమైనది.

ఫోన్ : 6491
పి. సి. రెడ్డి
అడ్వకేటు



ప్రపంచస్థాయికి చెందిన టెల్కోవారి కొత్త సాంకేతిక విజ్ఞానం సమర్పిస్తోంది, భారతీయ పరిస్థితుల కోసం మార్చబడినది గాక ప్రత్యేకంగా సృష్టించబడిన వాహనాన్ని.

టాటా 407: తేడా అయిన డిజైన్

నడపడంలో మరింత హాయి

నిర్వహణ సులభం

1. ఇంజన్ ఆయిల్
2. కేరియర్‌లో పెట్టు
3. ఫిల్ట్రేషన్ సెంటర్ స్థాయిక్

1. బ్రేకింగ్ ఫ్లూయిడ్

టాటా 407 పనితనం: శక్తి అతి ఎక్కువ, ఫ్యూయల్ ఖర్చు అతి తక్కువ

భారతదేశంలో కెల్లా విస్తృతమైన సేవ, విడిభాగాల సౌకర్యం

వివరాలకు మీకు దగ్గరలోగల టెల్కో డీలర్ని సంప్రదించండి.



టాటా 407:
100% స్వదేశపు తయారీ.
చిరకాలం నిలిచే నిర్మాణం.

టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ లిమిటెడ్


టెల్కో: ప్రావీణ్యతకు మరోపేరు

వివరాలకు, ఆర్డరు బుకింగు కొరకై సంప్రదించండి:

యం. జి. బ్రదర్స్

దర్గామిట్ట - నెల్లూరు 524 003 ఫోన్ : 4976, 6413

Tru-Life Vision



only with OPTONICA COLOUR TELEVISION

AUTHORISED DEALER

REDDY & REDDY

TRUNK ROAD NELLORE
PHONE 3666

దొంగ సారాతో దోచి, ధర్మకార్యాలు చేసే

ధర్మతేజ

ఆయువ్వ సమస్యలను చిత్రంలో రాన్ని వివరిస్తున్నాయి. డబ్బుఎలా సంపాదించినా, అంటే ఎన్ని అక్రమాలు, అక్రమాలు చేసి సంపాదించినా, ఆ డబ్బు ను ధర్మకార్యాలకు వినియోగించడం మంచిది. మరో విధంగా చెప్పాలంటే ఒక మంచి కార్యం కోసం ఎన్ని చెడ్డపనులైనా చెయ్యవచ్చు. ఈ వింత వాదనం కల్యాడి కంబైన్స్ వారు నిర్మించిన 'ధర్మతేజ'- చిత్రంలోనూ కనిపిస్తుంది.

ధర్మాధర్మ విచక్షణలేని జీవన ధర్మానికి ప్రతిరూపంగా ఎదిగిన ధర్మతేజ (కృష్ణంరాజు) జీవితగమనాన్ని త్రిప్పి చూస్తే, అతను పుట్టుకతో ఒక అనాధ. ఈ అనాధశిశువు ఒక కాటికాపరి ఇంట పెరుగుతాడు. శవాలకు సమర్పించే పిండాలను గోరుముద్దల్లాగాతింటూ పెద్దవాడవుతాడు. బ్రతుకుతెరువుకోసం ఒక సారా వ్యాపారస్తుణ్ణి ఆశ్రయిస్తాడు. దొంగసారా రవాణాలో అరెస్టవుతాడు. జైలుకు పోతాడు. జైలునుంచి తిరిగివచ్చి మరో బడా వ్యాపారస్తుని అండన చేరుతాడు. అక్కడ వ్యాపారంలో కిటుకులన్నీ అభ్యసిస్తాడు. తన యజమాని కూతుర్ని (రాధిక) పెళ్ళాడుతాడు. తానే స్వయంగా సారాకాచే వ్యాపారం పెట్టాడు. అందులో బాగా వృద్ధిచెందుతాడు.

శరనికి సాంబయ్య (శివకృష్ణ), ఆనంద్ (ఆనంద్) అనే ఇద్దరు అనాధలు తోడవుతారు.

ఈ సారాయి కథకు ఒక ప్రేమకథను కూడా జోడించారు. ధర్మతేజ వద్దవున్న ఆనంద్, రాంకుమార్ (రంగనాథ్) అనే సారావ్యాపారస్తుని చెల్లెలు విద్యను వివాహంచేసుకోవాలనుకుంటాడు. ఈ ప్రేమ పెళ్ళికి రాంకుమార్ అంగీకరించడు. ఆనంద్ విద్యల వివాహం తాను జరిపిస్తానని, రాంకుమార్ చేతనే వారి తలమీద అక్షింతలు వేయిస్తానని ధర్మతేజ ప్రతిజ్ఞ చేస్తాడు. దాంతో కథ పతాకస్థాయినందుకుంటుంది. తానుచేసిన ప్రతిజ్ఞ ప్రకారం పెళ్ళిమంటపంలో రాంకుమార్ చేతుల మీదుగా పిన్నలవుండి ఆనందితుల ఆనంద్ విద్యల పెళ్ళి జరిపించి వారిమీద అక్షింతలు వేయిస్తాడు. ఆనంద్ విద్యల వివాహం జరిపించటమే ధ్యేయంగా పెట్టుకున్న ధర్మతేజ ఆ కార్యంసాధించటంలో తన ప్రాణాలను అర్పిస్తాడు.

కథలో బలంలేదు. ఇందులో కనిపించేదంతా ధర్మతేజ సారాయికాచి, వ్యాపారం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

చెయ్యటం, ఆనంద్, విద్యల వివాహం జరిపించటం ఇవి పెద్ద ఘనకార్యాలా

"డబ్బు ఎలా సంపాదిస్తున్నామన్నది కాదు. ఆడబ్బును ఏ మంచికార్యాలకు వినియోగిస్తున్నామన్నది ముఖ్యం"- అని ధర్మతేజచేత చెప్పించడం సమంజసంగా లేదు. సారా వ్యాపారమంటే కొన్నివేల పేదకుటుంబాలు కూలిపోవటమేగా! పరోక్షంగా కొన్నివేల కుటుంబాలను కూల్చి డబ్బుగడించి ఆ డబ్బుతో ధర్మతేజ అనాధ శరణాలయాలు వగైరా నడిపటం ఎంతవరకు సమర్థనీయం? ధర్మబుద్ధికలిగి అనాధులను ఆదుకోవాలన్న ఉన్నత స్వభావంగల ధర్మతేజ, దొంగసారా వ్యాపారం చేపట్టటంతో అపాత్రదానంగా కోల్పోయింది.

ఇక కథనం విషయానికొస్తే, దర్శకుడు పేరాల కొన్నిదృశ్యాలు బాగామలిచాడు. ప్రేమజంట ఆనంద్, విద్యలు ఫ్లాష్‌బ్యాక్‌లో తమ కథని ధర్మతేజకు చెప్పటం, అలాగే మరో ఫ్లాష్‌బ్యాక్‌లో ధర్మతేజ తనకథను వినిపించటం బాగుంది. ధర్మతేజ, రామ్‌కుమార్‌ల మధ్య, ఎం.ఎల్.ఏ. శరభయ్య (కోట శ్రీనివాసరావు) సృష్టించిన విరోధం బాగుంది. శరభయ్య మాటలధోరణి రాజకీయ చిక్కులం పులుముకొని కపట నాటకంగా ప్రదర్శించటం బాగుంది.

ఈ చిత్రంలో హీరోను, విలన్ని ఒకే గాటకట్టేశాడు. ఎదురువేరనంటె విలనుగనే దొంగసారా వ్యాపారమే హీరో గారు కూడా చేస్తుంటాడు. ఇదేమీ బాగులేదు. ధర్మతేజ కన్నుతెరిస్తే ఎదుటివాడు భస్మమైపోతాడని సృష్టించిన భయం, అతను కన్నుతెరిచి నప్పుడు కనిపించదు. ఆయాపులు పేలవంగావున్నాయి. ప్రేమజంట వెళ్ళిన యంలో పోలీసు రాయకారంపూడా పేలవంగావుంది. విలన్లు జరిపే రహస్య మంతనాలు మూకోవ్యక్తి రాటుగావుండి వివటం, ఆ విషయాలు హీరోకిచెప్పటం చాలా పేలవంగావుంది. ఇలా చిత్రంలో బలంకంటె పేలవం ఎక్కువగా కనిపిస్తుంది.

సారావ్యాపారంలో పోగొట్టుకున్న విలువను పైరసగులు, దుమ్ముయ్యట్లలో నింజెట్టుకున్నారు కృష్ణంరాజు. రాధిక సోదిలోకి రానిపాత్ర. కోట శ్రీనివాసరావు, రంగనాథ్ మామూలు విలన్లుగానే కనిపించారు. ఆనంద్ చక్కగా నటించాడు. శివకృష్ణ, జగ్గయ్యలకు ప్రాముఖ్యతలేదు. విద్య పాత్ర పోషించిన నటికి మంచి భవిష్యత్తు వుంది.

కొత్త సంగీత దర్శకుడు విద్యాసాగర్ కొత్తబాణీలు వినిపించాడు. బాసీ లాల్ కెమెరా కమనీయం. ★

చక్కటి పరిశోధన

(4 వ పేజీ తరువాయి)

అంతర్ దృష్టి వుండదని అనటం సత్యం కాదు కాని, బాహ్య దృష్టి లేని వారిలో అంతర్ దృష్టి తీక్షణంగా వుంటుందనేది సత్యదూరంకాదు". -డాక్టర్ సంజీవదేవ్.

"లోకంలో కన్నులుండిచూడలేనివాడు కోకొల్లలు. కన్నులు లేకపోయినా ప్రజ్ఞా చక్షువులైన ప్రతిభావంతులు కొందరుంటారు. తోలుకన్నుం జంటకంటె మనో నేత్ర సహస్రమేమేలు".

డాక్టరు నండూరి రామకృష్ణమాచార్య పైచూపు లేకపోవడం మన్నవపైఅద్ద శాపం. అయినా అతడు దానిని ప్రత్యన్న వరంగా మార్చుకోగల సంస్కారవంతుడు. ఆదేఅంటే ఉద్యతంగా పుస్తకాలనుండి ఉద్ధరించి పుటలునింపి 'ఇదే పరిశోధన' అనిపించుకొనేవాడే. లేక పోబట్టే మనో నేత్రాన్ని విప్పార్చి తాను దర్శించింది విశదీకరించాడు. అందుకే ఇతని రచన ఎక్కడా విసుగుపుట్టించదు.

డా॥ బొడ్డుపల్లి పురుషోత్తం

ఇతివృత్తాన్నిబట్టి నవలలను ఈ క్రింది విధముగ వర్గీకరింపవచ్చునని మన్నవ అభిప్రాయం. 1. చారిత్రక నవలలు 2. సాంఘిక నవలలు 3. రాజకీయ నవలలు 4. అపరాధపరిశోధన నవలలు 5. పౌరాణిక నవలలు 6. ప్రబంధ నవలలు 7. తలనచిత్రసంభాషణనవలలు 8. పాత్రచిత్రణ ప్రధాననవలలు 9. మనస్తత్వవిశ్లేషణనవలలు 10. ప్రయోగాత్మక నవలలు.

శ్రీ సత్యనారాయణగారు తన సిద్ధాంత వ్యాసములో విషయవిభాగమునిట్లు చేసిరి.

1. జీవితము ప్రజ్ఞాశాలిబాపిరాజు :- బాపిరాజుగారి బాల్యం, విద్యాభ్యాసం, వివాహం, న్యాయవాదవృత్తి, ప్రిన్సిపాల్ పదవి మున్నగునవి ఇందుగలవు.

2. తెలుగునవలావిహంగవీక్షణం: ఇందులో తెలుగులో నవలావిర్భావం, తెలుగులో మొదటి నవలం ఏది, నవల నిర్వచనము, నవలాభాగము మున్నగునవి కలవు.

3. సాంఘికనవలానుశీలనం :- నారాయణరావు, తుఫాను, కోనంగి, జాజిమల్లి నవలు మున్నగువాని వివరణ ఇందుగలదు.

4. చారిత్రకనవలానుశీలనం: హిమబిందు, అడవిశాంతిశ్రీ, అంజమణి, గోనగన్నారెడ్డి మున్నగువానిపై విమర్శగలదు.

5. ఆంధ్రనవలావాఙ్మయం : బాపిరాజు స్థానం. అగ్రగామినవలాకారుడు, కావ్యదృక్పథము, లోకజ్ఞత, వర్ణనలు-మున్నగువాని వివరణగలదు.

6. ఆధార గ్రంథపట్టిక : సిద్ధాంత వ్యాసము వ్రాయుటకు ఏయే గ్రంధములు ఆధారమైనవో రచయిత వివరించిరి.

ఈ సిద్ధాంత వ్యాసమును వ్రాయుటకు అన్నివిధముల సహకరించిన పిరిసరీలలాము శ్రీమతి నిర్మలాదేవి అభినందనీయురాలు. పుస్తకములను చదివి వినిపించడం, భర్త చెప్పినవిషయములను వ్రాసి, వ్రాత ప్రతిని తయారు చేయడం మున్నగు విషయములలో ఈమె ఎంతో భర్తకు సహకరించినది. శ్రీ అడివి బాపిరాజుగారి "నవలా సాహిత్యానుశీలనము" సాహితీ ప్రియులు తప్పక చదువదగినది.

ప్రతులకు :- డా॥ మన్నవ సత్యనారాయణ ఎమ్. ఏ. పి. హెచ్. డి. తేలర్‌కోర్టు దగ్గర, గుంటూరు-522006.

మూల్యం రు 30/-

★

పద్యాలు- గేయాలు

(4వ పేజీ తరువాయి)

చేరగాని తనమెరగని
చదన కుతూహలమాతని
రాజకీయ జీవితమే!
చేసేదేదో చెప్పక
చేయడమాతని వ్యూహం!
చేతల్తో చెప్పినపుడు
గెలుపే దాసోహం!
శిథిలాలను శిఖరంగా
చేయగలుగు దేవ
నేదురుమల్లికి తెలిసిన
ఒకే ఒక్క త్రోవ!

★

సినిమా


(9వ పేజీ తరువాయి)

ట్యాలెంట్‌ను వెన్నో ప్రైవేట్ సంస్థలు నడుపుతున్నాయి. అందులో శిక్షణపొందిన వారిలో కొందరికి ఏవో చిన్నచిన్నపాత్రలు తప్ప గుర్తింపుపొందే పాత్రలు ఒకరిద్దరికి కూడా లభించడంలేదు. ఇలాంటితరుణంలో ఆంధ్రప్రదేశ్ ఫిలిమ్ అండ్ టి.వి. ఇన్‌స్టిట్యూట్‌ను వచ్చే జూన్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు డి. వి. ఎస్. రాజు తెలిపాడు. "ఇప్పటికే చాలా మంది చిన్నచిన్న కళాకారులకు పనిలేకుండా వానా ఇబ్బంది పడుతుండగా, ఈ ప్రభుత్వ ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన నటీనటులకు ఎలా అవకాశాలు లభిస్తాయి? ఎలాగా ఓన్లు రాష్ట్ర ప్రభుత్వంచేసే డాక్యుమెంటరీ చిత్రాలలో నటించవచ్చేమో" అని ఒక సినీప్రముఖుడు జోక్‌గా చెప్పినా అందులో నిజం కొంత లేకపోలేదు.

సినిమాల్లో నటించి పేరుప్రఖ్యాతులార్జించవచ్చన్న ఆశతో ఎందరో విద్యావంతులైన యువతీయువకులు సైతం తమ భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారు. అలాంటప్పుడు సినిమా మోజుతో యువతరాన్ని ప్రోత్సహిస్తే తప్పుదారి పట్టించడమా?

దీనికిబదులు వేరేదైనా వృత్తివిద్యను ప్రారంభించవచ్చుకదా?

★



అన్నిరకాల మందులు, వెటిరినరి, ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును. విచ్చేయండి!

వివేకా మెడికల్స్

రాగతోట సెంటర్
ట్రంకురోడ్డు-నెల్లూరు
ఫోన్ : 7691

ఒంగోలు ప్రిన్సి॥ జడ్జి కోర్టులో

O. S. No. 73/88

కుట్టుబోయిన నరసింహం -వాది

బాదా లక్ష్మమ్మ వగైరాలు -ప్రతివాదులు

To,
D6, Dr. మాపిరెడ్డి మహాలక్ష్మి,
P. H. సెంటరు,
దగదర్తి గ్రామం, కోవూరు DMC.

పై నెంబరున వాది సీపై దావా వేసి సీకు యెన్నిసార్లు పంపినను తీసుకొనందున యీ ప్రకటన ద్వారా మీ నోటీసు నిమిత్తము. 19-12-88 తేదికి వాయిదా అయి యున్నదిగాన ఆక్షేపణలున్న పై కోర్టులో ఉదయం 10గం॥ హాజరయి అరోజు తెల్పుకొనవలసినది లేనిచో ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

-కరవది వెంకటేశ్వర్లు
వాది అడ్వకేటు

In the 5th Assistant City Civil Court at Madras

U. C. O. S. No. 6189 of 87

Alavala Ramaiah Chetty, Proprietor of M/s. Alavala Ramaiah-Chetty & Co., -Plaintiffs

Vs.

1. A. Murugappa Reddy,
2. A. Dora,
3. A. Govindaraju,

Karur Village & Post, Tada Mandalam, Nellore Dt. -Defendants

The Plaintiffs have filed the above suit against you under Order. 37 C. P. C. for recovering Rs. 2275/- with further interest and costs and if you intend to contest the suit you must file appearance within ten days and give notice of appearance to the plaintiff's counsel with in the same time in default of your doing so the plaintiffs suit will be decreed as prayed for with costs.

Hearing Date : 15-12-88.

-C. PITCHAIAH
Advocate
10, Varadamuthiappan st.,
Madras-1.

సుగుణా

M/s. మూర్తి ఇంజనీరింగ్ కం.
సుబేదారుపేట రోడ్డు - నెల్లూరు
Phones: 5189, Res: 5152

జిల్లావార్తలు

(5వ పేజీ తరువాయి)

నెల్లూరు యువజన కేంద్ర కార్యాలయంలో ఈ సంస్థ మెట్రికులేషన్ కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. పరిసర సూర్యోదయ సంబంధిత నెల్లూరు జిల్లా ఎ. ఓ. శ్రీ పాలిటెక్నిక్ విద్యార్థులతో క్రికెట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.

వేగూరులో వాదం

కోవూరు మండలంలోని వేగూరు గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి కోసం నిర్మించిన భవనాన్ని ఆ గ్రామస్థులు ఆక్రమించుకొని రాత్రింబవళ్ళు అక్కడే జూదం ఆడుతున్నారట.

మెయిన్ రోడ్డులోనే వున్న పోలీస్ స్టేషనుకు ఈ సంగతి తెలియదా!

సర్వాయపాళెం దారిదోపిడి

కావలి సమీపంలోని సర్వాయపాళెం రోడ్డులో 23 తేది రాత్రి 10 గంటల ప్రాంతంలో దారి దోపిడి జరిగింది. స్కూటర్‌పైన కావలి వస్తుండిన ప్రసాద్, నారాయణ అనే వ్యక్తులను అడ్డగించి, వారి వద్దవున్న 700 రూపాయల నగదును, చేతిగడియారాలను ఇద్దరు దుండగులు బలవంతంగా పెరుక్కున్నారట. అంతటితో వదలిపెట్టకుండా వారిని కత్తులతో కట్టివేసి రోడ్డుపక్కన పడేశారట. ఆ ద్యారా అదే రోడ్డులో సర్వాయపాళెం నుండి సైకిల్‌పై వెళుతున్న శ్రీనివాసరావు, మల్లికార్జునరావు అనే వ్యక్తులను కర్రలతో కొట్టి గాయపర్చారట. కాని వారిలో ఒక వ్యక్తి తిరగబడడంతో దుండగులు పారిపోయారట. అంతకుముందు ఆ దారిలో సైకిల్‌పై వెళుతున్న ఒక శేషగిరిని అడ్డగించి అతని వద్దవున్న పైకాన్ని గుంజుకుని అతన్ని కూడా కాళ్ళుచేతులుకట్టి చెట్లప్రక్కన పడేశారట. పోలీసులు ఈ కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

★

ఉపాధ్యాయులు కావలెను

B.Sc., (M.P.C.) గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువ అర్హతలు కలిగినవారికి, అర్హతకు తగిన జీతం, వసతి కల్పించబడును. 8-12-88 లోగా స్వయంగా సంప్రదించండి!

కరెస్పాండెంట్
నవోదయ రెసిడెన్షియల్ స్కూలు,
సింగరాయకొండ, ప్రకాశం జిల్లా.

జనవాణి

(8వ పేజీ తరువాయి)

ఉపాధ్యాయుల నియామకానికై ఎదురు చూస్తూనేవున్నారు. ఈ సంవత్సరం ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాన్నయినా చేపడితే, కొంతమందికైనా ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుంది. దయచేసి ఉ. ప్ర. ప. ధర్మేంద్రగారు ఈ విషయంలో జోక్యం కల్గించుకుని నిరుద్యోగ ఉపాధ్యాయులకు ఉద్యోగాలు లభించే ఏర్పాట్లు చేయగలరని ఆశిస్తాను.

దుండిగం — ఎస్. వి. సుబ్బారావు

★

Phone : 4345, 5073

hmt ALLWYN
ఏకైక ఏజన్సీస్

గోడగడియారములు రు. 89/- మాత్రమే

మదీనా వాచ్ కంపెని
ఒరిజినల్ వాచ్‌ల నిలయం MADINA WATCH CO.
టౌన్‌హాల్ ఎదురుగా - నెల్లూరు.

• స్మృత్యంజలి •



జననం : 6-7-1924
మరణం : 4-12-1987

నా భార్య, కలకాలం నా హృదయంలో నిలిచిపోయిన

శ్రీమతి సత్యాల త్రిలోకసుందరి

4-12-88 తేది ప్రథమ వర్ధంతి సందర్భంలో ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ -

గంగపట్నం వెంకయ్య
M.A.B.Ed.
1/82. చిన్నపదుగుపాడు (కోవూరు)

The Nellore District Video Graphic Association
(Regd)

ప్రకటన

27-11-88 తేది నుండి వీడియోక్యాసెట్ కాపీగ కేసెట్ 1 టికి రూ 10/- చొప్పున వసూలు చేయవలసిందిగా అసోసియేషన్ నిర్ణయించడమైనది. కావున ప్రతి షై ప్రతి యజమానులు పైవిధంగా కాపీగ వసూలుచేయవలసినదిగా కోరడమైనది. కష్టమర్లు పైమార్పును గమనించి మాతో సహకరించవలసినదిగా కోరుచున్నాము

ఐ. నవకోటి
ప్రెసిడెంట్,
నెల్లూరు డిస్ట్రిక్ట్ వీడియోగ్రాఫిక్ అసోసియేషన్.

J.L. నారాయణ & న్యూ కంపెనీ Phone : 6729 నెల్లూరు-1

అందరికీ అందుబాటులో హనుమగిరి కాలనీ


వాయిదాల పద్ధతిలో ప్రతినెల లక్కీ డ్రాతో మా హనుమగిరి కాలనీలో ఇండ్ల ప్లాటు పొందండి.

నెల 1 కి రు. 500/-లు లేక రు. 250/-లు చొప్పున 60 నెలలుచెల్లించవలెను. ప్రతినెల లక్కీ డ్రా కలదు.

డ్రా లో గెలుపొందినవారు తదుపరి వాయిదాలు చెల్లించనవసరంలేదు.

14-1-89 తేది 'సంక్రాంతి' రోజున మొదటి డ్రా జరుగును

నెల్లూరు మద్రాసు జి. యన్. టి. రోడ్డుపై, బాలాజీ స్టీలుఫ్యాక్టరీ, పవన్‌కాలనీ, కోరా రెసిడెన్షియల్ కాలేజీలకు ప్రక్కన మా హనుమగిరి కాలనీ ప్లాట్లు కలవు.



వెంటనే,

1) రు. 500/-లు చెల్లించి ప్లాటు రిజర్వు చేసుకోవచ్చును
2) ప్రతి ఆదివారం ఉదయం 8-30 నుండి 12గం॥ వరకు స్థల సందర్శనమునకు మా ఆఫీసు నుండి ఉచిత వాహన సౌకర్యము కలదు.

— వివరములకు —
ప్రమోటర్స్ ఫోన్ : 6729
J. L. నారాయణ & న్యూ కంపెని
ఊర్వశి కాంప్లెక్స్, కాపువీధి
నెల్లూరు-1.

ప్లాటు ఉచితం హిమగిరి కాలనీ

నెల్లూరు.

మా కంపెనీ ద్వితీయ వార్షికోత్సవ సందర్భముగా 1-12-88 తేది నుండి 30-12-1988 తేది వరకు మా సప్తగిరి తల్పగిరి కాలనీలలో ప్లాటు కొన్నవారికి, మా హిమగిరి కాలనీలో ప్లాటు ఉచితముగా యివ్వబడును.

ప్లాటు ఖరీదు రు. 2500/- లు; దఫాల వారిగా రు. 200/-లు చొప్పున 15 నెలలు చెల్లించి ప్లాటు పొందవచ్చును.

వెంకటాచల సత్రం, ఇండియన్ మెడికల్ ఫ్యాక్టరీకి సమీపములో జి. యన్. టి. రోడ్డుపై అప్పయ్యగేటు ఓవర్‌బ్రిడ్జి ప్రక్కన మా హిమగిరి కాలనీ ప్లాట్లు కలవు.

Talpagiri Advertisers R.O. 139

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore - 524 001